TIMES OF VARTHA (19-07-24)gg_times of varha main (13-2).qxd 7/19/2024 6:38 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 19 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 361 | పేజీలు 11 | వెల : 6/-

సవాల్‌కు సిద్ధం

- 13 హామీలూ అమలు చెయ్
- అప్పుడే 6 గ్యారెంటీలు పూర్తి
- ఆగస్టు 15 కల్లా చెప్పినవన్నీ చేస్తే
- చేయలేకపోతే సీఎం పదవికి రిజైన్ చేస్తవా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, 13 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలుచేసి చూపిస్తే ఇప్పటికీ తాను రాజీనామా సవాల్‌కు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. 'కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, పారిపోయింది మీరే' అంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. గురువారం ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. 'నిరంతరంగా పారిపోయిన చరిత్ర మీది, నిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది' అని పేర్కొన్నారు. 'మీరు పదవుల కోసం పెదవులు మూసుకొని కూర్చుంటే, నేను మంత్రి, ఎమ్మెల్యే పదవులను తృణప్రాయంగా భావించి రాజీనామా చేసిన. నాకు పదవులు, రాజీనామాలు కొత్తకాదు, ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుందంటే

మిగతా 10లో..

మాటిచ్చాం.. మాఫీ చేశాం

- 11 లక్షల మంది రైతులకు రూ.లక్షలోపు రుణాలు మాఫీ
- అన్నదాత కండ్లల్లో ఆనందం చూస్తున్నాం ఇది మన దేశ చరిత్రలో మైలురాయి
- రూ.6,098.93 కోట్లు విడుదల
- ఆగస్టులోపు రెండు విడుతల్లో మిగతా రుణాలకూ చెల్లింపులు
- కాంగ్రెస్ మాటిస్తే శిలాశాసనమే
- వరంగల్‌లో రాహుల్ కృతజ్ఞత సభ : పంటరుణాల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రైతును రాజును చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అనే విధంగా పరిస్థితిని మారు స్తున్నాం. మే 6, 2022న వరంగల్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం. మొదటి విడతగా ఈ రోజు రాష్ట్రంలోని 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను జమ చేశాం. ఆగస్టులోపు రెండు విడుతల్లో మిగతా మొత్తాన్ని చెల్లించి రైతులను రుణ విముక్తుల్ని చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గురు వారం పంట రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో పాటు సీఎస్ పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమన్వయం చేశారు. రుణమాఫీపై రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలతో ఈ సందర్భంగా సీఎం తన అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ మాటిస్తే శిలాశాసన మని మరోసారి నిరూపితమైందని సీఎం అన్నారు. "నాడు కరీంనగర్‌లో సోనియా గాంధీ తెలం గాణ ప్రజల ఆకాంక్ష నాకు తెలుసని మాటిచ్చారు. పార్టీకి తీరని నష్టం జరుగు తుందని తెలిసినా మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వరంగల్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తున్నాం. గత పాలకులు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండు సార్లు మాట తప్పారు. మొదటి ఐదేండ్లలో కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి, రూ.12 వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. రెండో సారి 2018లో రూ. 12 వేల కోట్లు మాఫీ చేస్తామని చెప్పి కేవలం రూ. 9 వేల కోట్లు మాత్రమే చెల్లించారు. పదేండ్లలో గత సర్కార్ రూ. 21 వేల కోట్ల రుణాలను మాత్రమే మాఫీ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఎనిమిది నెలల్లోనే రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తోంది.. నా 16 ఏండ్ల రాజకీయ ప్రయాణంలో మరుపురాని రోజిది. రుణమాఫీ చేసే భాగ్యం నాకు కలిగింది. ఏ అవాంతరాలు లేకుండా రుణమాఫీ పూర్తి చేస్తాం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. కొంత మంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహ సృష్టిస్తున్నారనీ, రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని అన్నారు. పాస్‌బుక్‌నే కొలబద్దగా తీసుకొని రుణాలను మాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రుణమాఫీ ప్రక్రియలో సమస్యలు తలెత్తితే వ్యవసాయ శాఖ, సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా

మిగతా 10లో..

సెంటర్ల వారిగా ఫలితాలివ్వండి

న్యూఢిల్లీ : నీట్ యుజి పరీక్షలకు సంబంధించి సుప్రీంకోర్టు గురువారం జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణ అధీకృత సంస్థ ఎన్‌టిఎకు కీలక ఆదేశాలు వెలువరించిం ది. ఎల్లుండి అంటే ఈ నెల 20వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా పరీ క్షా కేంద్రం , నగరాల వారిగా ఫలితాల వివరాలను ప్రకటించాలని స్పష్టం చేసింది. వీటిని వెబ్‌సైట్‌లో ఎన్‌టిఎ పొందుపర్చాల్సి ఉంటుంది. అయితే ఈ క్రమంలో వి ద్యార్థుల గుర్తింపు వివరాలను వెల్లడించరాదని సూచించింది. నీట్ యుజి పరీక్షా ప్రశ్నాపత్రాల లీకేజ్ ఇతరత్రా అక్రమాల విషయం దేశవ్యాప్తంగా సంచలనానికి దా రితీసింది. ఈ క్రమంలో నీట్ పిజి రద్దు కావాలనికొన్ని పిటిషన్లు దాఖలు అయ్యాయి.

అయితే కొన్ని చోట్లనే పరీక్షల

మిగతా 10లో..

రైతు భరోసా కెసిఆర్, మల్లారెడ్డి లాంటి వాళ్లకోసం కాదు

- అసలైన రైతుకు నిబంధన ప్రకారం రైతు భరోసా ఇస్తాం
- ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ కర్తవ్యం
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతులకు ఉచిత విద్యుత్తు, ఏకకాలంలో రుణమాఫీ ఘనత
- విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

7లో..

రైతుబంధు పైసలు రుణమాఫీకి

- 7వేల కోట్ల రైతుబంధు నిధులు దారిమళ్లించారు
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వ మోసానికి ఇదే పరాకాష్ట
- 40 లక్షల మంది అర్హుల్లో 11లక్షల మందే ఎంపిక
- గత రుణమాఫీ లబ్ధిదారులతో పోల్చితే నాల్గోవంతే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రుణమాఫీ పేరిట రాష్ట్ర రైతాంగాన్ని రేవంత్ సర్కార్ మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులకు జూన్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు నిధుల్లోంచి రూ.7000 కోట్లు దారిమళ్లించి వాటిని రుణమాఫీగా అందిస్తున్నామని చెబుతూ రేవంత్ సర్కార్ పోజులు కొడ్తున్నదని ఎక్స్‌వేదికగా దుయ్యబట్టారు. రైతులకు హక్కుగా రావాల్సిన రైతుబంధు డబ్బు నుంచి కొంతమొత్తాన్ని విదిల్చి రుణమాఫీగా ఇస్తున్నట్టు చెప్పుకోవడం దారుణమని మండిపడ్డారు. 40 లక్షల పైచిలుకు రైతులు రూ. లక్ష వరకు రుణాలు తీసుకుంటే వీరిలో

కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని, 2014, 2018లో కేసీఆర్ సరార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులే అర్హులా? అని ప్రశ్నించారు. 2014లోనే కేసీఆర్ సరార్ లక్షలోపు రుణాలను మాఫీ చేసేందుకు రూ. 16,144 కోట్లు వెచ్చించి సుమారు 35 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చిందని గుర్తుచేశారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ. 19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు అని వివరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు రూ. 2 లక్షల వరకు పంట రుణాలన్నీ వెంటనే మాఫీ చేయాలని, అర్హులైన రైతులందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మెడికల్ డివైజెస్ పార్ సంపద సృష్టించే వనరు

హైదరాబాద్‌ను మెడికల్ ఎక్విప్‌మెంట్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న కృతనిశ్చయంతో కేసీఆర్ సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్‌లో మెడికల్ డివైజెస్ పార్ ఏర్పాటు చేశారని, అది రాష్ట్రానికి ఎంతో సంపద సృష్టించే వనరు కానుందని కేటీఆర్ తెలిపారు. ఈ పార్‌లో ఏర్పాటైన సహజానంద్ మెడికల్ టెక్నాలజీస్ లిమిటేడ్ మొదటిసారిగా స్టెంట్లను ఉత్పత్తి చేసిందని, ఆ సంస్థకు సంబంధించిన స్టెంట్లు నేటి నుంచి మారెట్‌లో రానుండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఉత్పత్తయ్యే ప్రొడక్ట్‌లు దేశ, ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్‌పోర్ట్ కానుండటం గర్వంగా ఉందని చెప్పారు.

ఈనెల 25న రాష్ట్ర బడ్జెట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర శాసనసభ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 23వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు, 24వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను గవర్నర్ జారీ చేశారు. మొదటి రోజున అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు సంతాపం ఉండనుంది. ఈ నెల 25వ తేదీన పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈనెల 23న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పూర్తిస్థాయి బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించే గ్రాంట్లు, ఇతర నిధులను పరిశీలించి బడ్జెట్‌కు తుదిరూపం ఇవ్వనున్నారు. ఈనెల 25వ తేదీన అసెంబ్లీ కమిటీ హాల్లో కేబినెట్ సమావేశం నిర్వహించి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అనుమతివ్వనుంది. నాలుగు నెలల కోసం ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ ఆమోదించిన రూ.2.75 లక్షల కోట్ల ఓటాన్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. సుమారు పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. బడ్జెట్‌తో పాటు ధరణి, రైతుభరోసా, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు, జాబ్ క్యాలండర్, సంక్షేమ పథకాల్లో అక్రమంగా

మిగతా 10లో..

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను పూల బొకే అందించి కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మెదక్ జిల్లా శాంతిభద్రతలకు పరిరక్షించడంలో కింది స్థాయి అధికారులను సమన్వయం చేస్తూ ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపడతామని చెప్పారు

బోనాల వీడియో సాంగ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో ముఖ్యమైన బోనాల పండుగకు సంబంధించిన వీడియో సిడిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గొప్ప ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో అన్ని అమ్మవారి ఆలయాలలో బోనాలు సమర్పించడం, కులాలకు అతీతంగా కలిసి నిర్వహించే బోనాల పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా ఈ సిడిని తయారు చేయడం అభినందనీయం అన్నారు. సాయి లహరీ స్టూడియో ద్వారా మొట్టమొదటి అమ్మవారి బోనాల పాటను ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించడం పట్ల యూనిట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అద్భుతమైన బోనాల ఆడియో రచించిన సింగర్ సాయి లవోలా, అంజలీ బృంద సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నా చేతుల మీదుగా అమ్మవారి ఆ పాటను రిలీజ్ చేయడం, వీడియో షూటింగ్ ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేసిన టీం అందరిని అభినందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి లవోల, అంజలి, క్రాంతి కుమార్, కొరియోగ్రాఫర్ తోట ప్రశాంత్, కెమెరా, వెంకట్ వర్మ, మ్యూజిక్ విజయ్ ఐలేని, ఆర్ట్ డైరెక్షన్ క్రాంతి కుమార్, రాజు, లవోల స్టూడియో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

హెచ్ సి ఏ ఉమెన్ క్రికెట్ లీగ్ టోర్నీకి జిల్లా క్రీడాకారిణిలు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జట్టులో హంసిని, అమూల్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమెన్ క్రికెట్ లీగ్ టోర్నీకి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు క్రీడాకారిణిలు ఎంపికైనట్లు కోచ్ చామకూర బాగారెడ్డి తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా క్రికెటర్ల ఎంపికల ప్రక్రియ నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన హంసిని, అమూల్య జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో (వినాయక్ నగర్) గల అమ్మ వెంచర్ లో నిజామాబాద్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో కోచ్ బాగా రెడ్డి వద్ద శిక్షణ పొందుతున్నారు. అయితే పోటీ ప్రపంచంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జట్టులో చోటు సాధించడం అంత సులువైన విషయం కాదు. అందులోనూ జిల్లాకు చెందిన వీరిద్దరూ హెచ్ సి ఏ మహిళా క్రికెట్ జట్టులో చోటు సాధించడం గమనార్హం. ఈ సందర్భంగా వీరిని నిజామాబాద్ క్రికెట్ అకాడమీ తరఫున అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని రైతు వేదిక లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రుణమాఫీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి రైతుల పక్షాన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

మెదక్ జిల్లాలో రుణమాఫీ కార్యక్రమం

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఎల్డీఎం నరసింహమూర్తి గురువారం కౌడిపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ఎల్డీఎం నరసింహమూర్తి సంబంధిత ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు జిల్లాలలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి రుణమాఫీపై రైతుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో న్ జిల్లా

కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 45,882 మంది రైతుల కుటుంబాలకు సంబందించిన 48,864 రుణం పొందిన ఎకౌంటు లలో 241.82 కోట్ల రూపాయల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రైతులకు రైతు రుణమాఫీలో ఇబ్బందులు ఎదురవకుండా గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రైతును రాజును చేయడమే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేస్తున్నారని తెలిపారు. –రైతు రుణమాఫీ రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున సాగు కొరకు రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. రైతులకు ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం పట్ల రైతుల ఆనందానికి అవధులు లేవని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి ఆదర్శ రైతు రామకృష్ణ గౌడ్ సంబంధిత ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి రుణపడి ఉంటాం....

రుణమాఫీ కావడంతో సంబరాలు చేసుకుంటున్నమెదక్ జిల్లా రైతన్నలూ

రైతు వేదికలో అంబరాని అంటాతున్న సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది. ఇవాళ 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదలయ్యాయి. మొత్తం రైతుల ఖాతాల్లోకి రూ. 6 వేల 98 కోట్ల నిధులు చేరాయి. ఇక రెండో విడతలో ఈ నెలాఖరులోపే రూ. లక్షన్నర రుణమాఫీ కానుంది. ఆగస్టు దాటక ముందే రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు రుణమాఫీకి మొత్తం రూ. 31 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సర్కార్ తెలిపింది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ఆదేశించింది. రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. వారి ఇబ్బందులతో పాటు రుణమాఫీ నిధుల జమ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు. రైతు రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నాడు తెలంగాణ ఇస్తామని కరీంనగర్ గడ్డపై నుంచి సోనియాగాంధీ హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆ విధంగానే 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసి కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్

పార్టీదని చెప్పారు గత ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను తప్పుదోవ పట్టించదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవటంలో నాటి ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకపోవటంతో అన్నదాతలు విశ్వాసం కోల్పోయారని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో మే 6 2022 నాడు కాంగ్రెస్ పార్టీ వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. వీటితో పాటు తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలపై ప్రకటన చేశారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.... రుణమాఫీ చేసేందుకు సిద్ధమైందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే ఇవాళ్టి నుంచే నిధులను జమ చేస్తోందని పేర్కొన్నారు. తొలి విడతలో భాగంగా 6 వేల 98 కోట్ల రూపాయలను జమ చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ సవ్యయంగా జరిగేందుకు సహకరించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ్టి రోజు నా జీవితంలో మరుపురాని రోజు. ఈరోజును నేను ఎప్పటికీ మర్చిపోలేను. రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేసే అవకాశం దక్కింది. ఇంతటి అవకాశం వచ్చినందకు చాలా సంతోషంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగానే అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలోనే రైతుల రుణాలను మాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల కోసమే ఈ ప్రభుత్వమే పని చేస్తుందని చెప్పారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా ఉంటుందన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఈ నెలఖారులో వరంగల్ వేదికగా రైతుల తరపున కృతజ్ఞత సభను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తామని తెలిపారు. అనంతరం పలువురు రైతులకు రైతు రుణమాఫీ చెక్కులను అందజేశారు.

రుణ మాఫీ సంబరాల్లో రైతన్నలు..

వారితో పాటే పాల్గొన్నా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సచివాలయంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...రుణమాఫీ పొందిన వివిధ జిల్లాల రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి..మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రైతు వేదిక నుండి లో రైతు రుణ మాఫీ సంబరాల్లో పాల్గొన్న , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఎల్డిఎం నరసింహమూర్తి అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు కె కేశవరావు , సీఎస్ శాంతి కుమారి, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు

జూరాల గేట్లు ఎత్తివేత

ఎగువ రాష్ట్రాల్లో కృష్ణానది పరివాహకంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల్లో అల్మట్టి , నారాయణపూర్ జలాశయాలు గరిష్ట స్థాయికి చేరి నిండుకుండలను తలపిస్తున్నాయి. వరదనీటిని సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎగువ నుంచి వచ్చే 46195క్యూసెక్కుల వరదనీటి ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని గురువారం నాడు జూరాల ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసింది. దీంతో జూరాల నుంచి 30,013క్యూసెక్కుల వరద దిగువన శ్రీశైలం జలాశయం దిశగా పరుగులు పెడుతోంది.

కుక్కల బెడదపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

నగరంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత మాట్లాడుతూ... నగరంలో కుక్కల బెడద రోజురోజుకీ పెరుగుతుందని చిన్నపిల్లలు, పెద్ద వాళ్ళ పై, బైకులపై వెళ్తున్న వాళ్లపైన దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. అలాగే వీధుల్లో పిచ్చికుక్కల బెడద విపరీతంగా పెరిగి రోడ్లపైన పశువులు ఎక్కడికక్కడ

నిలిచి ఉండడం వల్ల ఆ మార్గంలో వెళ్లే ప్రజలకు అవి తోపులాడుకుంటూ జనాల పైకి రావటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వాటిని గోశాలకు తరలించి రోడ్లపై ప్లాస్టిక్ తిని పశువులు మరణిస్తున్నాయని, కాబట్టి వాటి ప్రాణాన్ని కాపాడాలని, అలాగే నగరంలో వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ఎక్కడికక్కడ గుంతల్లో నీళ్లు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు ఏర్పడతాయని, అలాగే నిలిచిన నీళ్ల వల్ల దోమలతో సీజనల్ వ్యాధులు ఎక్కువగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను సరిచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు కటారి రాములు, నలవాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి

అధికారుల తో సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెకప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శిం చాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికో సారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెరువులు, కాలువ గట్లపైనే కాకుండా ఇతర అనుకూల ప్రదేశాలను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలను సందర్శించి, ఎక్కడైనా లోటుపాట్లు నెలకొని ఉంటే, వాటిని సరిచేయాలని, అవసరమైన చోట మొక్కలు నాటించాలన్నారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్‌కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పేదింటి ఆడపిల్లల పెళ్ళికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా అని మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్, సాలూర మండలాలతో పాటు పట్టణానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, మున్సిపల్ వైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్ లతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి 206మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా,నాయకులు తూము శరత్ రెడ్డి,మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు అల్లే జనార్దన్,మందర్నా రవి, శరత్,చీల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'రుణమాఫీ' రైతు చేతికి అందాలి

బ్యాంకర్లకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని,దీని వల్ల జిల్లాలో 44,469 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు.మరో పక్షం రోజులలో లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందని అన్నారు. రుణమాఫీ కింద ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులను నేరుగా రైతుల విత్ డ్రా చేసుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ నిధులను పాత బకాయిలు,ఇతర రుణాల కింద మినహాయించుకోకూడదని,ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల అధికారులకు తెలియజేయాలని సూచించారు.రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు.ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని, నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంకేత్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్,లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం రైతాంగ, విప్లవ ఉద్యమాలకు తీరని లోటు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘన నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ నాయకుడు, కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్. ఆర్. భవన్, కోటగల్లీలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నిన్న ఖమ్మం పట్టణంలో రైలు ప్రమాదంలో మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ మరణం పార్టీకి, విప్లవోద్యమానికే కాకుండా, పీడిత వర్గాలకు ఎనలేని లోటన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సోదరులు నలుగురూ విప్లవోద్యమానికి తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అనేక సంవత్సరాలు అజ్ఞాతదళ జీవితం గడిపారన్నారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, సంయుక్త కిసాన్ మోర్చా సభ్యుడుగా రైతాంగ పోరాటాల్లో, ఇటీవల కాలంలో జరిగిన దేశవ్యాప్త రైతు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణంకోసం ఎనలేని కృషి చేశారన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ కు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తుందన్నారు. పీడితజన విముక్తికోసం, సమ సమాజం కోసం ఉద్యమించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధనలో పయనించడమే కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సీ. హెచ్. సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు డి. కిషన్, మురళి, పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పీ.ఓ.డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా నాయకుడు విటల్, సాయిరెడ్డి, కిరణ్, గంగాధర్ పీఓడబ్ల్యు నాయకురాలు సుధారాణి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు...

ఏకకాలంలో రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు...

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతు సోదరులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ మున్సిపల్ చైర్ తూము పర్సన్ పద్మా శరత్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్,తహసీల్దార్ గంగాధర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వరుణ్,మెహరానంద్ లు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల వరకు పంట రుణ మాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా బోధన్ మండలానికి చెందిన యువ రైతు రవి మాట్లాడుతూ 2 లక్షల రుణమాఫీ అమలులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతును నిలబెట్టే నాయకుడు రాష్ట్రంలో లేకుండా పోయారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తోడ్పాటుతో సాగు రంగంపై గట్టి నమ్మకం ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6098 కోట్ల రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాకు 226 కోట్లు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని సీఎం తెలిపారు.గత పాలకుల కారణంగా రాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయి,ప్రతీ నెల రూ.7 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని మండిపడ్డారు. అయినప్పటికీ, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని అన్నారు.అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, న రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడుగు గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, రామ్మోహన్, గంగాశంకర్, పాషా, తూము శరత్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు పెళ్ళి కానుకగా

కల్యాణ లక్ష్మీ,షాదీముభారక్ పథకం

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిరుపేద కుటుంబాలకు పెళ్ళి కానుకగా కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకమని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఆడబిడ్డ పెండ్లి చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు కల్యాణ లక్ష్మి చెక్కులు వారికి తోడ్పా టును అందిస్తోందని ఆయన అన్నారు.ఎడపల్లి మండలానికి చెందిన 61మంది లబ్ధిదారులకు గురువారం షాధిముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఎడపల్లి మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయంలో కొనసాగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.నిరుపేద కుటుంబాలకు పెళ్లి అనేది భారం కాకుడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకంతో లబ్ది చేకూరుస్తుందని అన్నారు. ందరో నిరుపేద కుటుంబాలలో ఆనందాన్ని నింపు తుందని అన్నారు.కళ్యాణలక్ష్మి చెక్కులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అందించే సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారంరూ.1,00,116 అందజేస్తుందని,ఈచెక్కులు నేరుగా తమ బ్యాంక్ ఖాతాల్లో వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు థాహెర్ బిన్ హందాన్, ఆర్డీఓ, తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీఓ శంకర్,ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రజిత యాదవ్,నాయకులు బిల్లా రామ్మోహన్,శంకర్ నాయుడు,ఈరంటీ లింగం, ఎల్లయ్య యాదవ్,బంజా కామప్ప,పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

అదుపు తప్పిన డీసీఎం వ్యాన్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం బోనకల్ వెళ్లే రహదారిలో నామవరం దాటిన తర్వాత అదుపు తప్పి ముళ్ళకం పలోకి దూసుకువెళ్లిన డీసీఎం వ్యాన్.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పాఠశాలల్లో ఉత్తిర్ణత శాతాన్ని ఉపాధ్యాయులు పెంచాలని, ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తీర్చే బాధ్యత తమదని, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ రామారావుతో కలిసి విద్యాశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై, ఇబ్బందులపై, విద్యా ప్రమాణాలపై ఒక్కో పాఠశాల హెడ్మాస్టర్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు తీర్చడం ఎమ్మెల్యేగా తన బాధ్యతని దీంతోపాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ప్రతీ సబ్జెక్ట్ లో నూటికి 75 మార్కులకు తక్కువ రాకుండా ఉండేందుకు కావలసిన విద్యా ప్రమాణాలు పెంచడం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బాధ్యతని ఆయన అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం జరుగుతున్న పనులలో ఏ పాఠశాలలో ఏపని అత్యవసరము ప్రధానోపాధ్యాయులు గుర్తించి అత్యవసరమైన పనులను ముందుగా చేపట్టి పాఠశాలలో నెలకొన్న ఇబ్బందులను నివారించాలని ఆయన కోరారు.ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తీర్చాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లోనే చదివించేవిధంగా చూడాలని,విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న దగ్గర ఉపాధ్యాయులు ఎక్కువగా ఉంటే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోటుకి డిప్యుటేషన్ పై పంపాలని ఎంఈఓకు సూచించారు.స్కావెంజర్ లను సైతం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఒకే టీచర్ ఉండడం వల్ల విద్యార్థులు చేరలేకపోతున్నారని కనీసం ప్రతీ సబ్జెక్టుకు ఒక్క టీచర్ ఉండేలా చూడాలని దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఉపా ద్యాయులు ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధన్వాల్,ఎంపీడీవో శంకర్,ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-07-24)gg_times of varha main (13-2).qxd 7/19/2024 6:38 AM Page 4

ఆన్ లైన్ మట్కా నిర్వాహకుల అరెస్ట్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ఆన్ లైన్ లో మట్కా నిర్వహిస్తున్న ఇద్దరు మట్కారాయుళ్లను గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో బోధన్‌లో దాడులు నిర్వహించారు ఆన్లైన్లో మట్కా నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వద్ద నుంచి 8680 రూపాయలను స్వాధీన పరుచుకున్నారు. ఈ దాడులలో టాస్క్ఫోర్స్ సిఐ పురుషోత్తం సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులపై విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

బేషరతుగా జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలి

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం డిమాండ్

జర్నలిస్టులంటే ఏమాత్రం గౌరవం లేని విజయసాయిరెడ్డి మీడియా రంగంలోకి రావాలనుకోవడం దురదృష్టకరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వైసీపీ నేత,మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది.ఈ మేరకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు, ఉపాధ్యక్షులు బోడ పాటి సుబ్బారావు ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నేతగా, పెద్దల సభలో అనుభవం కలిగిన విజయసాయి రెడ్డికి ఎప్పుడు ఏమి మాట్లాడాలో తెలియదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో ఉన్నప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని, హుందాగా మాట్లాడాలని ఆయనకు తెలియదా?తెలుసు,తెలిసి కూడా అహంకారం, అధికార దర్పం ఆయన ఇంకా మరిచి పోలేదు అనుకుంటా. ప్రస్తుతం నువ్వొక అధికారం కోల్పోయిన మా జీవి, అధికారం కోల్పోయిన చచ్చిన పాము లాంటివాడివి, కోరలు పీకిన సర్పానివి, ఇక తమరు నోరు అదుపులో పెట్టుకోవడం మంచిది అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు హెచ్చరించారు.మిమ్ములను ప్రశ్నించిన ఎవరినైనా వ్యక్తిగత దూషణలు చేయడం మీకు ఆనవాయితీగా వస్తోందన్న విమర్శలు గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్న సంగతి ముందు తెలుసుకోండి.ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే. వైసీపీ 2024 అట్టర్ ఫ్లాప్ అవ్వడానికి కూడా నీవే కారణం,నువ్వొక రాజకీయ విషనాగువి అని మీ పార్టీవారే తమరిని ఈసడించు కుంటున్నారు.ఇవి గమనించుకుని నోట్లో నీళ్లు పోసుకుని గమ్మున కూర్చుంటే మంచిదని రంగ నాయకులు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. మీడియా ప్రతినిధులపై నోరు పారేసుకున్న ఏ రాజకీయ నాయకుడు కూడా మరీ ఇంతగా దిగజారిన దాఖలాలు లేవు అని ఆయన మండిపడ్డారు.మీపై కొన్ని ఆరోపణలు వచ్చినప్పుడు ధైర్యంగా సమాధానం చెప్పాలే గానీ తమరిని ప్రశ్నించి మీ సమాధానం రాబట్టుకోవాలి అనుకున్న జర్నలిస్టులను పేరు పెట్టి మరీ వార్నింగ్ ఇచ్చినట్లు మాట్లాడితే తమరి కారు కూతలకు బెదిరిపోయే వాళ్ళు కాదు మా తెలుగు జర్నలిస్టులు. ప్రశ్నించడం మా హక్కు, ప్రశ్నించలేనప్పుడు మేమెలా జర్నలిస్టులం అవుతాం.అసలు సమస్యను పక్క దారి పట్టించేలా ఏవేవో మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై నోరుపారేసుకోవడం అత్యంత నీచం హేయం ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగవ స్తంభం గా ఉన్న మీడియా ప్రతినిధులమైన జర్నలిస్టులను తమరు మాట్లాడుతున్న తీరు పద్ధతి కాదు. జర్నలిస్టులంటే ఏమాత్రం గౌరవం లేని మీరు మీడియా రంగంలోకి రావాలనుకోవడం

దురదృష్టకరం అన్నారు. జర్నలిస్టులను అరే ఒరే ఏరా వాడు అంటూ ప్రెస్ మీట్ లో దిగజారిపోయి మాట్లాడారు. ఇలాగే ప్రెస్ మీట్ పెట్టి జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలి, చెప్పని పక్షంలో జర్నలిస్ట్ సంఘాల జె.ఏ.సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడానికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘంగా తాము ముందుంటామని రంగనాయకులు తెలిపారు.ఇకనైనా వైఖరి మార్చుకుని వెంటనే రాష్ట్రంలో తమ మనో భావాలు దెబ్బతినకుండా జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలి అని రంగనాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులుగా విజ్ఞత లేని వ్యక్తిగా వ్యవహరించిన తమరి తీరు సరికాదు అన్నారు.నేనింతే అనే నియంత వైఖరిని విడనాడాలని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా హితవు పలికారు.మీడియా సమావేశాల్లో మైకులు కనబడగానే బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులమని మరచి ఇష్టారీతిన మాట్లాడడం ఇటీవలి కాలంలో సాధారణమైపోయింది.ఈ పద్ధతి మారాలి.జర్నలిస్టులు కూడా సదరు విషయం.. నిజమా. కాదా తెలుసుకుని,మంచి విషయమైతే, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటే మైకులు పెట్టండి.వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత అభిప్రాయాలు,కోపంతోనో ఆవేశం తోనో మాట్లాడే వారి వద్ద మైకులు పెట్టొద్దు.ఆ మీడియా సమావేశాన్ని సాధ్యమైనంత వరకు బహిష్కరిస్తూ ఉంటే మరోసారి ఎవరూ కూడా విజయసాయిరెడ్డిలా దిగజారిమాట్లాడరు.కావున జర్నలిస్టులు కూడా ఆ దిశగా ఆలోచన చేయాలని మేడవరపు రంగనాయకులు సూచించారు.

డీజిపి కి శుభాకాంక్షలు తెలిపిన గురుద్వారా ప్రబంధక్ కమిటీ

తల్వార్ బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన దర్శన్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీజీపీ డాక్టర్ జితేందర్ ను నిజామాబాద్ గురుద్వారా ప్రబంధక్ మాజీ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నుంచి సిఖ్ సమాజం తరపున హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ గురుద్వారా ప్రబంధక్ కమిటీ మాజీ అధ్యక్షుడు సర్దార్ దర్శన్ సింగ్ సోఖీ ఆధ్వర్యంలో సిక్ సాంప్రదాయమైన తల్వార్ ను బహుకరించి ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గురునాం సింగ్ సోఖీ, గురుదేవ్ సింగ్ సోఖీ, సోను సందీప్ సింగ్ సోఖీ తదితరులు పాల్గొన్నారు.

పాత బాన్సువాడ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

పాత బాన్సువాడ హనుమాన్ మందిరంలో హరినామ సంకీర్తనలు ,ప్రత్యేక పూజా మహోత్సవాలు, ఉట్టి కొట్టడం, గోపాల కాలువలు, అభిషేకాలు, ప్రసాద వితరణ, భజన లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగినవి .ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దుద్దాల అంజిరెడ్డి ,కోశాధికారి తేలి ఉమా మహేష్ , గొల్ల గంగారం, వడ్ల మొనప్ప ,దాసరి నాగరాజు, కొండ శ్రీనివాస్, దాసరి స్వామి, గం గారం, అర్చకులు జపాల చంద్రశేఖర్ శర్మ ,అఖిల్ శర్మ తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

విఠలేశ్వరుని ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గ్రామంలోని పాండురంగ విఠలేశ్వర మందిరంలో గురువారం రుక్మిణి సమేత పాండు రంగనికి మంగళ హారతి నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక తొలి ఏకాదశి పురస్కరించుకొని వర్కర్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని ఆలయ అర్చకులు శివ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వీడీసీ ఛైర్మెన్ గంగాధర్, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు మొగులయ్య, లక్ష్మణ్, రాంజి, సాయిలు, పీరాజీ, శివకుమార్, హన్మంత్రెడ్డి, అశోక్, పూజారులు సిద్దయప్ప, శివప్రసాద్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేసిన పీఎస్ఆర్.. కే.బీ.ఆర్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రైతులకు రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా చేస్తున్న సంబురాలలో బాగంగా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట, వర్ని మండలం యస్ యన్ పురం రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు , మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. దేశాయిపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పోచారం , బాలరాజు , ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు.ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..ఇదో గొప్ప సంఘటన. రైతుల జీవితంలో ఇంతవరకు జరగని సంఘటన ఇప్పుడు జరుగుతుంది.దేశ చరిత్రలో ఒకేసారి రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ ఎప్పుడు కాలేదు.ఇదే మొదటిసారి, రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వంతో ఇది సాధ్యమైంది. మనం ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకోవచ్చు.నేను 2014 నుండి 2018 వరకు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేశాం. రూ. 25,000 చొప్పున నాలుగు విడతలుగా చేశాం. ఇందుకోసం అప్పుడు రూ. 16,170 కోట్లు ఖర్చు చేశాం.2018 తరువాత రెండవ విడత ప్రభుత్వంలో రూ. 20,000 కోట్ల రుణాలు ఉండగా రూ. 12,000 కోట్ల వరకు మాత్రమే అందించారు. ఇంకా రూ. 8,000 కోట్లు రైతుల ఖాతాలలో జమ కాలేదు.కానీ నలబై లక్షల మంది రైతులకు ముప్పై ఒక్క వేల కోట్ల రూపాయలు, రెండు లక్షల రూపాయల వరకు ఒకేసారి అందించడం భారతదేశంలో ఇదే ప్రథమం.ఒకేసారి రెండు లక్షల రూపాయల వరకు రుణాన్ని మాఫీ చేయడం మాత్రం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి.ఇలాంటిది ఎప్పుడూ జరగలేదు. అందుకే సంబురాలు చేసుకుంటున్నాం.ఈరోజు 11.48 లక్షల మంది రైతులకు లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయి.ఈనెల చివరి లోపున లక్ష రూపాయల నుండి లక్షా యాభై వేల రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు నగధు అందుతుంది.ఆగస్టు 1 నుంచి ఆగస్టు15 లోపు రెండు లక్షల రూపాయల రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో నగధు జమ చేస్తారు.ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 నాటికి రుణమాఫీ ప్రక్రియ పూర్తవుతుంది.ఒకే విడతలో రుణాలను మాఫీ చేయడం ఎంత కష్టమో నాకు తెలుసు.నిధులు సమకూర్చడానికి నిద్రలేని రాత్రులు గడిపామని ఆర్థికమంత్రి బట్టి విక్రమార్క గారు అన్నారంటే ఎంత కష్టపడ్డారో అర్థం అవుతుంది.ఎన్నికల కంటే ముందు రాహుల్ గాంధీ గారు మే 5న వరంగల్ సభ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రివర్గ సభ్యులు రుణమాఫీని అమలు చేస్తున్నారు.ముఖ్యమంత్రి అనుమతితో నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి పంటల సాగుకు నీరు విడుదల చేయించాం.రాష్ట్రంలో కేవలం నిజాంసాగర్ ప్రాజెక్టు కింద మాత్రమే వరి నాట్లు వేశారు.ఒకవేళ నీళ్ళు తగ్గితే నేను ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి కొండపోచమ్మ సాగర్ నుండి నీటిని తెచ్చి పంటలను కాపాడుతాం.కాసుల బాలరాజు రాష్ట్ర స్థాయి పదవిలో ఉన్నారు.బయటి నుండి వచ్చిన వారు కొన్నాళ్ళు ఉంటారు, తరువాత సర్దుకుని పోతారు.బాన్సువాడ నియోజకవర్గంలో రైతులకు, పేదలకు అండగా ఉండడానికి నేను బాలరాజు కలిసి పనిచేస్తాం.బాన్సువాడ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏరువాల కృష్ణారెడ్డి, నాయకులు పిట్ల శ్రీధర్ తోపాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రైతులను రుణ విముక్తి చేయడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ చారిత్రక దినాన్ని పురస్కరించుకొని గురువారం బోధన్ మండలం ఊటుపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ల చిత్రపటాలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు,రైతులు పాలాభిషేకం జరిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టప్పా సాయిలు, కారేగామ్ అశోక్ రెడ్డి, ఖాదర్ పాషా, భాస్కర్ రెడ్డి, బల్లెపు నరసయ్య, జమీల్, ఇస్మాయిల్, జట్పట్ పోశెట్టి, దస్తగిరి, పిట్ల గంగాధర్, గోత్రాల సాయిలు, సుధాకర్, శ్యామ్, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బానుస్వాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామ రైతువేదిక క్లస్టర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతగా లక్ష రూపాయల రుణం మాఫీ చేయడం జరిగింది. అందుకని రుణ మాఫీ అయిన రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిచిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది.ఏఐ యూడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్.కొత్తపల్లి విండో అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి.విండో డైరెక్టర్ పీర్యా నాయక్.గ్రామ అధ్యక్షులు కృష్ణ.క్లస్టర్ గ్రామాల నాయకులు,కార్యకర్తలు,రైతు సోదరులు, పాల్గొనడం జరిగింది.

బాన్సువాడలో బోనమెత్తిన పి.ఎస్.ఆర్.కె. బి.ఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని స్థానిక మాతా శిశు సంరక్షణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో గురువారం నిర్వహించిన బోనాల వేడుక మహోత్సవంలో మాజీ మంత్రి, మాజీ శాసనసభాపతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజులు హాజరై బోనం ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆషాడ మాసం సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మైసమ్మకు బోనాలు సమర్పించి ,జంతువులను బలి ఇచ్చి, మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రసాద్ తో పాటు డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు ,సిబ్బంది, తోపాటు ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును సన్మానించిన చింతకుంట మాజీ సర్పంచ్ లింగన్న



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులు అయిన కాసుల బాలరాజు అన్న నీ వారి స్వగృహం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన చింతకుంట గ్రామ మాజీ సర్పంచ్ లింగన్న వారి వెంట మైనార్టీ మొహమ్మద్ ఇస్మాయిల్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు అబ్దుల్ ఖలెక్,సీనియర్ నాయకులు షేక్ అజీమ్,సయ్యద్ ఇలియాస్ అలీ ,సత్య పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-07-2024

శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయం ప్రాంగణంలో గురువారం ద్వాదశి సందర్భంగా పురస్కరించుకొని ఆలయ కమిటీ వారి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు ఉచితంగా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. శ్రీ రుక్మిణి విట్టలేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టి, ధూప, దీప, నైవేద్యాలు, హారతులు ఇచ్చారు. వార్కారి సాంప్రదాయ పద్ధతిలో సంకీర్తనలు నిర్వహించారు. పండరిపూర్ భక్తులు భారీ సంఖ్యలో హాజరై తీర్థ,ప్రసాద, నైవేద్యాలు,స్వీకరించి శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి మోచి గణేష్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, వార్కారి సాంప్రదాయ భక్తులు,కాలనీవాసులు,హిందూ బంధువులు, పాల్గొన్నారు.

విఠేశ్వరాలయంలో ఏనుగు రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

తొలి ఏకాదశి పురస్కరించుకొని బాన్సువాడ కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా బైరాపూర్ లోని విఠలశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకంటే ముందు బైరాపూర్ కు వస్తున్న ఏనుగు రవీందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. వందలాదిమంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ఊరేగింపుగా విఠలేశ్వర ఆలయం వరకు తీసుకువచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాడి పంటలతో అన్నదాత ఇళ్లల్లో వెలుగులు నిండాలని మొక్కుకున్నట్లు ఏనుగు రవీందర్ రెడ్డి వెల్లడించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజు పటేల్ బీర్కూర్ కొత్తకొండ భాస్కర్, పాత బాలకృష్ణ, ఉన్నారు.

రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం సురుల్లబాద్ మండలం దుర్కి, రుద్రుర్ మండల కేంద్రము లోని రైతు వేధికల వద్ద రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రుణ మాఫీ లో బాగంగా మొదటి విడతగ ఈరోజు 1.00లక్ష రూపాయల రుణమాఫీ చేసిన శుభ సందర్భంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ఎంపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ,మాజీ స్పీకర్,మాజీ మంత్రి,బాన్సువాడ శాసన సభ్యులుపోచారం శ్రీనివాసరెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ చిత్ర పటాలకు దుర్కి క్లస్టర్ పరిధి, రుద్రుర్ క్లస్టర్ పరిధి లోని రైతులతో కలిసి పాలభిషేకం చేశారు. ఈ సంబరాలలో దుర్కి క్లస్టర్, రుద్రుర్ క్లస్టర్ పరిధి లోని రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

బాన్సువాడ అంగన్వాడి మూడవ కేంద్రంలో అమ్మ మాటు అంగన్వాడి బాట మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సాయిబాబా గల్లి అంగన్వాడి సెంటర్ 3 నందు గురువారం అమ్మ మాట ంఅంగన్వాడి బాట మహోత్సవంలో భాగంగా తల్లి దండ్రులతో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి, అదే విధంగా అంగన్వాడీ సెంటర్లో నమోదును పెంచాలని, అంగన్వాడి సెంటర్లో ప్రీస్కూల్ పిల్లలను నమోదు చేయాలని, తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక పాఠశాలకు వెళ్లినటువంటి బాలురకు ప్రీస్కూల్ సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరిగింది .అదేవిధంగా మూడు సంవత్సరాల పిల్లల గృహ సందర్శన చేసి వారిని అంగన్వాడి సెంటర్ కి పంపించాలని తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విజయ, ఇంద్రాణి, సరస్వతి, సూపర్వైజర్ సౌభాగ్య,గ్రామస్తులు, పాల్గొనడం జరిగింది.

దీపావళి కానుకగా 'మెకానిక్ రాకీ'

హీరో విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీలో 'మెకానిక్ రాకీ'గా అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. హై బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. మెకానిక్ రాకీ చిత్రాన్ని అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ గన్, రెంచ్‌ను పట్టుకుని కనిపించారు.

అర్హులైన రైతుకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

ప్రతి రోజూ వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరిగే రుణమాఫీ వివరాలను అందించాలి

బ్యాంకులకు వచ్చే రైతుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బ్యాంక్ మేనేజర్లు సమన్వయంగా వ్యవహరించాలి

రైతు రుణమాఫీ పై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంకు మేనేజర్ తో గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 45 వేల 882 మంది రైతుల241.82 కోట్ల రూపాయల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 12-12-2018 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ ఎల్ డి ఎం, నరసింహమూర్తి, బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంక్ మేనేజర్లు కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు

గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన శ్రీ సాయి హనుమాన్ ఆలయ కమిటీ ప్రతినిధులు.

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదీరిన శ్రీ సాయి హనుమాన్ ఆలయంలో ఈనెల 21 ఆదివారం నాడు నిర్వహించే గురు పౌర్ణమి వేడుకల్లో కోరుతూ గురువారం మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి,ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి ని బాన్సువాడ పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ వస్తానని మాట ఇచ్చినట్లు వారు తెలిపారు. అలాగే ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు సైతం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వా నించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్,తో పాటు ప్రతినిధులు ఉప్పరి లింగం,బత్తిని విట్టల్,కొంపల్లి కిషన్,సింగీత విజయ్ కుమార్,కాంబ్లే జయరాం,తో పాటు,పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణమాఫీ ప్రత్యక్ష ప్రసార వీక్షణ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూరు మండల కేంద్రంలో ని రైతు వేదిక నందు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వీక్షించడం జరిగింది. సీఎం బటన్ నొక్కి రైతు రుణమాఫీని ప్రారంభించడంజరిగింది. అనంతరం తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంబర్ సింగ్, మాజీ సర్పంచులు కర్లం సాయి రెడ్డి,సత్యనారాయణ, రవి, చందూరు ఫ్యాక్స్ అధ్యక్షులు ప్యారం అశోక్, వైస్స్ చైర్మన్ తారా సింగ్, ఫ్యాక్స్ డైరెక్టర్లు మాదరపు రుక్మిణి రామ్ రెడ్డి మేడిపల్లి సాయిలు, బజన్లల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోత రాజు శ్రీనివాస్, రైతు కిసాన్ అధ్యక్షులు గుర్ల సాయిలు, రమావత్ శ్రీకాంత్, గుర్ల మల్లయ్య ,వై. సాయిలు,జి.సాయిలు ,పెద్దబ్బాయి, చిన్న సాయిలు ,జి. సాయిలు, జి. సంగయ్య ,టీ. భూమయ్య, వెంకట్ రెడ్డి, రూప్సింగ్ , సాయిలు , సాయిలు, కమ్మరి మోహన్ , అధికారులు ఏవో జాభిధా బేగం, ఏఈఓ సౌజన్య ,ఫ్యాక్స్ సీఈఓ భూమయ్య, రైతులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

చలమల కృష్ణయ్యకు నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం రాఘవపురం గ్రామం చెందిన గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు చలమల కృష్ణయ్య 90 ఈరోజు అకాల మరణం చెందారు, మరణ వార్త తెలియగానే సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కృష్ణయ్య పార్థివ దేహానికి పార్టీ పథకాన్ని కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఘవపురం గ్రామంలో సిపిఐ 34 సంవత్సరాల క్రితం నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు, నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ములు జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, కొల్లి బాబు, శ్రీరామ్ వెంకన్న, నక్కన బోయిన లింగయ్య, దొబ్బల పిచ్చయ్య, చలమల కృష్ణ, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణయ్య నేత్రాలను నేత్రనిధికి ఇవ్వటం గొప్ప పరిణామం అని అలా చేయటం వల్ల మరొకరికి నేత్రదానం చేసి ఒక వ్యక్తికి కంటి చూపు కు అవకాశం కల్పించినందుకు కుటుంబ సభ్యులను అభినందించి, ఓదార్చారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . అనగాని మంగారావు గౌడ్.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన పొంగులేటి అనుచరుడు అనగాని మంగారావు గౌడ్. రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు. కానీ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని భరోసా ఇచ్చి రుణ మాఫీ చేసిన సందర్భంగా రైతులందరూ ఫుల్ కుషి చేస్తున్నట్లు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దండు సాయి కిరణ్, మిత్రబృందం...

పార్టీ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరాము ,

పార్టీ బలోపేతానికి మరింత కృషి.. దండు సాయికిరణ్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గురువారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన దండు సాయి కిరణ్, మరియు వారి మిత్రబృందం , దండు సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధిని పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ మేము కూడా భాగమై ఉండాలని ఉద్దేశంతో మా యూత్ అందరం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఇకమీదట కాంగ్రెస్ పార్టీని మా యూత్ ఆధ్వర్యంలో మరింత ముందుకు తీసుకెళుతామని తెలియజేశారు, బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అందులో ముఖ్యంగా యువత అలాంటి యువత ముందుకు వస్తున్న వస్తున్నందుకు పార్టీకి మరింత బలోపేతం చేకూరుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దండు కిరణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తులు రాయపాటి వెంకటేష్, అజయ్, కృష్ణ, సురేష్, అమర్, శ్రీను, శేఖర్, ప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి తూము వేణు పుష్పారెడ్డి కోప్పి శెట్టిదినేష్ శ్రీకాంత్ పటేల్ శివ కుక్కల రమేష్ జాంగిర్ అస్లాం మాధురి రాము చున్ను పాష నయీమ్ నజీర్ ఆయాజ్ అబ్దుల్లా రేష్మ సంధ్య రేణుక తదితరులు పాల్గొన్నారు..

సయ్యద్ సులేమాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో పార్టీ కార్యకర్త సయ్యద్ సులేమాన్. సయ్యద్ రియాస్ తల్లి రెండు రోజుల క్రితం మరణించినారు ఆ విషయం తెలుసుకొని గురువారం ఆయన కుటుంబ సభ్యలను పరామర్శించి నా మాజీ స్పీకర్, బాన్స్ వాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఆయన వెంట బోర్లం గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గోపన్ పల్లి సాయిలు, రాజేశ్వర్ గౌడ్, పర్వం రెడ్డి, జలీల్ ,కాశీరం, సతీష్ గౌడ్, మన్నె చిన్న సాయిలు, భరత్ ,రవి, తదితరులు, పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల పరిధిలో రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుణమాఫీ పండగ సంబరాలలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా రెండు లక్షల రుణమాఫీకి కసురత్తులు లక్షలోపు రుణాలను ఒకే తప్పలి మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణం మాఫీ చేయడానికి అనేక షరతులను పెట్టి రైతులుకు ఆశ చూపి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు లేకుండా ఉన్నా సరే రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిధులు సమకూర్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అంటే ఏదైనా ఉంటే అది మా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. మొదటి విడతలు లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసి, రెండో విడతలో లక్షన్నర రూపాయలు ఉన్న రైతాంగానికి మొత్తం ఒకే సారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. లక్షన్నర పైబడి 2 లక్షల లోపు ఉన్న రైతంగానికి మొత్తం పూర్తిగా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మాఫీ కూడా ఆగస్టు నెల15 వరకు పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11.50 లక్షల మంది రైతులు లక్ష రూపాయల లోపు రైతులు లబ్ధి పొందినట్లు ఆయన తెలిపారు .రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతాంగం మొత్తం మిఠాయిలు తినిపించుకుంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య తాసిల్దార్ అనంతుల రమేష్ బాబు, ఎంపీడీవో ఏ రామయ్య, వ్యవసాయ శాఖ అధికారి పల్లెల నాగయ్య మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ మండల కాంగ్రెస్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ,కిసాన్ సెల్ మండల నాయకులు కొప్పుల గోవిందరావు, రైతులు చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి ,నాగుల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు శేషగిరిరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున, సొసైటీ డైరెక్టర్ టైగర్ కొల్లి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

పదేండ్లుగా రైతు మెడపై వేలాడుతున్న రుణ కత్తిని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం

రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోనూ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడు అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తిని కలుగజేయడానికి రైతు రుణమాఫీ చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతుల హృదయాల్లో చిరస్థాయి గా నిలిచి ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు.గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం అభినందనీయమన్నారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలని సీఎం ఆలోచన విధానం గొప్పదని ఆందోజు రవీంద్ర చారి అన్నారు.

దోమల నివారణ అవగాహన సదస్సు

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.. నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : యు సి డి, ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేన

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై యు సి డి, ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేన ఆధ్వర్యంలో గురువారం రోజున కూకట్పల్లిలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేయడం జరిగింది.పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, డెంగీ జ్వరానికి కారణమైన దోమలు ఇళ్లల్లోనే పెరుగుతాయని, నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు.నీటి నిల్వ ఉండే డ్రమ్ములు సిమెంటు తొట్టిలు, కుండలు, కూలర్లు, పూలకుండీలా క్రింది ప్లేట్లు, నల్ల గుంతల్లో నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత, ఆర్పీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఇంచార్జి బండి రమేష్

కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రైతు సుభిక్షంగా ఉంటే గ్రామం రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుందని తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్రంలో గురువారం రైతు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి రమేష్ పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీని గడువు లోపలె అమలు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం అన్నారు.ఇలాంటి పథకాన్ని దేశమంతా అమలు చేసి రైతు రాజ్యం కోసం కృషి చేయాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దినేష్,శ్రీకాంత్,శివ, చున్ను పాషా, కుక్కల రమేష్, మధు గౌడ్,అస్లాం,వరహాల స్వామి, మధు గౌడ్, రేష్మ,సంధ్య, రేణుక, కల్పన,పాల్గొన్నారు....

శంకర్‌పల్లిలో అయాన జువెలర్స్ షాపును ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం అయాన జువెలర్స్ షాపు రెండవ బ్రాంచిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్పీకర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ షాపుకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన బంగారాన్ని, సిల్వర్ ను వినియోగించాలని తెలిపారు. మరెన్నో అయాన గోల్డ్ షాప్ బ్రాంచ్ లను ప్రారంభించాలని స్పీకర్, ఎమ్మెల్యే కోరుకున్నారు. షాపు యజమాని ఎర్రం కొండారెడ్డి.. స్పీకర్, ఎమ్మెల్యేను బొకేలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. షాపు యజమాని ఎర్రం కొండారెడ్డి కి స్పీకర్, ఎమ్మెల్యే ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. బిల్డింగ్ యజమాని మాశెట్టి శ్వేత రాఘవేందర్ లను స్పీకర్, ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, జబర్దస్త్ షో ఆర్టిస్ట్ కుమారి వర్ష, మండల, మున్సిపల్ కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

చింతకాని పిఎసి చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రైతు అంటే రాజులా వుండాలి అని, వ్యవసాయం దండగ కాదు పండగలా రైతు సంతోషపడాలి అనే ఉద్దేశ్యంతో ఆనాడు అప్పుల్లో కూరుకొని, గిట్టుబాటు ధరలు లేక, కుటుంబాన్ని కూడా పోషించలేక, చివరకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేక,ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల పరిస్థితి చూసి, వారిని ఎలాగైనా ఆదుకోవాలనే పట్టుదలతో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో అప్పుల్లో కూరుకొని వున్న రైతుల కోసం రుణమాఫీ,ఉచిత విద్యుత్ లాంటి గొప్ప పథకాలు అమలు చేయడం వల్ల రైతుకు అండగా చాలా మేలు చెయడం జరిగింది.తరువాత వచ్చిన కేంద్ర, రాష్ట్ర పాలకుల రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు మళ్ళీ అప్పుల్లోకూరుకొని, వ్యవసాయం దండగ అనే పరిస్థితికి రావడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో వున్న రైతుని మళ్ళీ ఆదుకోవాలి అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రెండు లక్షల రూపాయల ఋణ మాఫి పథకం హామీనీ ఇవ్వడం జరిగింది.ఇందిరమ్మ రాజ్యం మళ్లీ అధికారంలోకి రావడం జరిగింది. రైతన్నలకు ఇచ్చిన హామీ ప్రకారంమాట తప్పకుండా రైతు ఋణ మాఫీ పథకం అమలు చేసే కార్యక్రమం సాయంత్రం 3.30 గంటలకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి ఆర్థికశాఖా మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ , సహకారశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ మరియు సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు అందరూ పాల్గొని ప్రారంభం చేయు చున్నారు.కావున ప్రతీ రైతువేదికలలో జరిగే ఈ గొప్ప కార్యక్రమంలో రైతన్నలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అన్నీ పార్టీల నాయకులూ పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపవలసిందిగా కోరుచున్నాము.

హెగ్డోలి గ్రామంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బానుస్వాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామ రైతువేదిక క్లస్టర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతగా లక్ష రూపాయల రుణం మాఫీ చేయడం జరిగింది. అందుకని గురువారం రుణ మాఫీ అయిన రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్ రాజు లచిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ,ఏ ఈ ఓ శంకర్ ,డిసిసి డెలిగేట్ హన్మంతు, మాజీ ఎంపిటిసి హన్మంతు రావ్ ,అర్జున్ రావ్ , తోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు, రైతు సోదరులు, పాల్గొనడం జరిగింది.

మహిళా సమాఖ్య లీడర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా

20సం. గా వెట్టిచాకిరి చేస్తున్నారు. మహిళా సమాఖ్య లీడర్ లకు ఎలాంటి వేతనం లేదు : ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి ఎమ్మార్వో మండల ఆఫీసు ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళ సమాఖ్య లీడర్ ల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఇటు జీహెచ్ ఎంసి ఆఫీసు లకు , పొదుపు సంఘాలకు 20సం. లుగా పని చేస్తున్న మహిళ సమాఖ్య లీడర్ లకు ఎలాంటి వేతనం లేకుండా వెట్టిచాకిరి చేపించుకుంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, జీహెచ్ ఎంసి అధికారులు స్పందించి మహిళ సమాఖ్య లీడర్ లను గుర్తించి వారికి గౌరవ వేతనాలు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీలోని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కీ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.గణిత,కె. సరస్వతి, టి. అనంత లక్ష్మీ,జి. సంతోషి, ఏ. స్వరూప,ఎం. మధులత, శ్రీదేవి, లత,ఏ.లక్ష్మీ,సునంద, జె. శోభారాణి,యాదమ్మ, ఎం. లక్ష్మీ, బి. భాగ్యలక్ష్మి, విమల,విజయ, హేమలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు...

రుణమాఫీ సంబరాలు..

పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బిచుకుంద

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహ్మద్ నగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబురాల్లో (రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం) రైతులతో కలిసి పాల్గొన్నారు..అలాగేడోన్ గలి మండలంలోని లింబర్ గ్రామంలో రెత్తు రుణమాఫీ లిస్ట్ ని విడుదల చేశారు రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాలాభిషేకం చేశారు..జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు..ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని.ఇది ప్రజా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి 25 వేల చొప్పున నాలుగు దఫాల్లో లక్ష రూపాయలు మాఫీ చేస్తే అది వడ్డీలకే సరిపోయిందని అన్నారు.రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పి ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.2018 లో మళ్లీ అధికారంలోకి వచ్చినా కూడా నాలుగు ఏళ్లలో రైతులకు రుణమాఫీ చేయకుండా ఎలక్షన్స్ ముందు నామమాత్రంగా అసంపూర్తిగా చేసిందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆగష్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని రైతులకు భరోసా ఇవ్వగా.బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ ఇది అసాధ్యమని ఎద్దేవా చేశారని,ఆ పార్టీ నాయకుడు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఏకంగా తాను రాజీనామా చేస్తానని సవాలు విసిరుతూ ప్రగల్భాలు పలికాడని అన్నారు. ఇప్పుడు హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అప్పుల పాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.7 లక్షల కోట్ల అప్పు ఉన్నప్ప టికీ,రాష్ట్రానికి ఆర్థిక భారమైనా కూడా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేస్తూ ప్రజా ప్రభుత్వం అన్నం పెట్టే అన్నదాతల రుణం తీర్చు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరు బాటిల్లో సిగరెట్ పీకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండల కేంద్రంలోని సరళ మైసమ్మ వైన్స్ లో యువకులు బీర్ బాటిల్ కొనుగోలు చేయగా దాంట్లో సిగరెట్ పీకలు, దుమ్ము ధూళి తో ఉన్న బీర్ బాటిల్ ను ఇచ్చిన వైన్స్ సిబ్బంది. ఇదేంటని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వైన్స్ పై చట్టమెరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న మద్యం ప్రియులు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-07-2024

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు పెద్దపీట...

రుణమాఫీ చేయాలంటే దమ్ము ధైర్యం కావాలి...

రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు సీఎం రేవంత్ రెడ్డికే...

నర్మెట గ్రామ అధ్యక్షులు మోతకాని కనకయ్య...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలంటే దమ్ము ధైర్యం కావాలని ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి ఉందని నర్మెట గ్రామ అధ్యక్షులు మోతకాని కనకయ్య అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నంగునూర్ మండల పరిధిలోని నార్మెట్ట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు మోతకాని కనకయ్య ఆధ్వర్యంలో పాలాభి షేకం చేశారు.ఈ సందర్భంగా మోతకాని కనకయ్య మాట్లాడుతూ ముందు ముందు సామాన్య ప్రజల హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అణిచి కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అన్నం పెట్టే రైతు అప్పుల పాలు కాకుండా ఉండాలని రైతు రుణమాఫీ శ్రీకారం చుట్టారని అన్నారు.ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంధ మల్ల యాదగిరి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి, దండ్ల పర్శరాములు, మంకల కనకయ్య, రాములు, బాలకిషన్, బోదాసు రాజు, మహేష్, శేఖర్, మల్లేశం, దాండ్ల శేఖర్, లక్ష్మన్, కొమిర్ ఏళ్లవ్వ పాల్గొన్నారు...

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతుల రుణమాఫీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చి తెలంగాణ అన్నదాతలకు తీపి కబురందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి, తెలంగాణ రైతన్నల తరపున కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, జూలై 18వ తేదీన సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ కానున్నాయి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేప్పినట్లు రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు మాత్రమే రేషన్ కార్డు ఉపయోగపడుతుందని, పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ పథకం అమలవుతుందని క్లారిటీ ఇచ్చారు. ఆగస్ట్ 15 వరకు మూడు దశల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తిచేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్పొరేటర్ అభినందనలు తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సిహేచ్ భాస్కర్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, బాలస్వామి, యాదగిరి, సంగమేష్, ఫారూఖ్, ఖలీమ్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, సిద్దయ్య, మహేష్, సంతోష్ బిరాదర్, ఉమేష్, రవీందర్, ప్రభాకర్, షకీల్ మున్నా, ఇంతియాజ్, బషీర్, సత్తార్, అజామ్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, వల్లి రమణ, ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కెసిఆర్, మల్లారెడ్డి లాంటి వాళ్ల కోసం కాదు

అసలైన రైతుకు నిబంధన ప్రకారం రైతు భరోసా ఇస్తాం

ఇచ్చిన మాట ప్రకారం రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ కర్తవ్యం

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతులకు ఉచిత విద్యుత్తు, ఏకకాలంలో రుణమాఫీ ఘనత

ఎంపీ అరవింద్ తెస్తాను అన్న పసుపు బోర్డు ఎక్కడుంది..?

ఇంతటి అభివృద్ధి పదంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా కూల్చేస్తారు..?

ప్రతిపక్ష నాయకులుగా నిర్మాణాత్మక సలహాలు ఇచ్చి ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి

విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను ఇచ్చి తీరుతుందని, అందులో వందల ఎకరాల్లో భూములు ఉన్న కేసీఆర్ మల్లారెడ్డి లాంటి వారి కోసం రైతు భరోసా ఇచ్చే ప్రసక్తి లేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మాట మీద ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు డిక్లరేషన్ జరిగిన సభలో చెప్పిన మాట ప్రకారం దానికి అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం అని అన్నారు. ఇందులో భాగంగా కుటుంబానికి రెండు లక్షల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసేందుకు జీవో నెంబర్ 5, 6, 7/2024 ను విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అభినందిస్తున్నామన్నారు. ఇంత పెద్ద పరిణామం మామూలు విషయం కాదని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిందన్నారు. ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాళేశ్వరం నుంచి మొదలుకొని అన్ని సంక్షేమ పథకాలలో చేయని దోపిడీ, అవినీతి లేదని ఆరోపించారు. మొత్తం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సంప్రదించి సుమారు 32 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన అన్నారు. ఇది తెలంగాణ చరిత్రలోనే చారిత్రాత్మకమైన ఘట్టం అని అన్నారు. ఈ విషయంలో ఎంపీ అరవింద్ సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం తగదని అతని ఐదు సంవత్సరాల పదవి కాలంలో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన బూటకపు మాటలను ఎత్తిపొడుతూ పసుపు బోర్డు ఎక్కడ ఉందని నిలదీశారు. అంతే కాకుండా ఆరు సంవత్సరాల ప్రధానమంత్రి మోడీ పాలనలో ఇచ్చిన హామీలు అమలైన దాఖలాలు ఎక్కడ ఉన్నాయని నిలదీశారు. నిరుద్యోగ నిర్మూలన, రైతు ఆదాయం రెట్టింపు, స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఐదేళ్లలో పసుపు బోర్డ్ తేలేని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే ముందు కొంచెం సిగ్గు ఉండాలని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులుగా, మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తెల్లారి నుంచి కాంగ్రెస్ పార్టీ కూలిపోతుంది అని ఏడుస్తూ విమర్శించడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి టిఆర్ఎస్, బిజెపి పార్టీలు కలిసి కాంగ్రెస్ పార్టీని కూల్చే ప్రయత్నాలు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నేటికీ కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలో మకాం వేసి నరేంద్ర మోడీ కాళ్ళు మొక్కుతూ కాకా పడుతున్న ప్రస్తుత వాస్తవ పరిస్థితులను ప్రస్తావించారు. రాజ్యసభ సభ్యుణ్ణి బిజెపిలో కలిపే ప్రయత్నాలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అయితే గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 90 మంది ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ పార్టీలో కలుపుకోలేదా అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం 15 రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేశారని కిషన్ రెడ్డి పై తప్పిదాన్ని ఎత్తిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మాత్రమే ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని... అంతేకానీ ఎటువంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ఎల్పిని కాంగ్రెస్ పార్టీలో కలుపుకుంటాం కలుపుకోబోతున్నాం అని బల్లగుద్ది చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1200 కోట్ల నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అన్ని స్కూళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. అనతి కాలంలోనే అభివృద్ధి సంక్షేమం బాటలో పయనిస్తున్న కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోయడం ప్రతిపక్షాలకు సబబు కాదని, ఈ విషయం ప్రజలు గమనిస్తున్నారని గుర్తుచేస్తూ ప్రజల చేత అపహాస్య పాలు కావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, జావిద్ అక్రమ్, ముప్ప గంగారెడ్డి, అమృత పూర్ గంగాధర్, మోత్కూరు నవీన్ గౌడ్, బాకారం రవి, ఉమ్మాజీ నరేష్, ఎల్లయ్య, లింగం నాయకులు పాల్గొన్నారు.

నాలుగు డీఏలను విడుదల చేయాలి

జిల్లా యు టి ఎఫ్ కోశాధికారి జి వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాలుగు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా యుటిఎఫ్ కోశాధికారి జి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన నాలుగు డీఏలను వెంటనే ఇవ్వాలని పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని పిఆర్సి ని ఉపాధ్యాయులకు ఇంప్లిమెంట్ చేయాలని అదేవిధంగా ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన ఖాళీలను తిరిగి ప్రమోషన్లతో నింపాలని డిమాండ్ చేశారు కేజీబీవీ ఉద్యోగినులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వెంటనే వారికి బేసిక్ పే స్కేల్స్ అమలు చేయాలని కోరారు. ఈరోజు టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ సేకరణలో భాగంగా మోతే మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శించి సభ్యత్వం చేయడమే కాకుండా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరారెడ్డి ,జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి, మండల అధ్యక్షులు ఏల సీనయ్య , ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల ఉపాధ్యక్షులు సాయి శ్యామ్ ,జిల్లా పత్రిక కన్వీనర్ బి.లాలు ,వీరన్న శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా భక్తవత్సలం, దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పాటయింది. గత కొన్ని సంవత్సరాలుగా ఫెడరేషన్ గుర్తింపు లేకుండా ఉండిపోయిన అసోసియేషన్ తిరిగి నూతన కార్యవర్గం ఫెడరేషన్ నుంచి అనుమతి పొంది ఏర్పాటయింది. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెస్లింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా భక్తవత్సలం, ప్రధాన కార్యదర్శిగా ఐ. దేవేందర్ తోపాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే 2015 నుంచి 2018 వరకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగిన అసోసియేషన్ 2018 నుంచి 2024 వరకు ఫెడరేషన్ గుర్తింపు లేకుండానే కొనసాగింది. దీంతో ఈ సంవత్సరం రాష్ట్ర అసోసియేషన్ లోని ప్రధాన బాధ్యులు ఒక నిర్ణయానికి వచ్చి అన్ని జిల్లాలలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లాల వారీగా ఎన్నికలు చేపట్టిన అనంతరం తమకు అఫిలియేషన్ ఇవ్వాల్సిందిగా ఫెడరేషన్ ను లేఖ ద్వారా కోరారు. దీంతో ఫెడరేషన్ అంగీకరించి అనుమతించడంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో నూతన కార్యవర్గాలు ఏర్పాటు కాగా అందులో నిజామాబాద్ జిల్లాలో సైతం గతంలో ఉన్న కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు రాజ్ కుమార్ సుబేదార్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష కార్యదర్శులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నర్సింగరావు, జైపాల్, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

తమకు కనీస వేతనం 18000 చెల్లించాలని, పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు.సిఐటి యు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే ఇంటికి ఆశ వర్కర్లు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు వర్తింప చేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నన్నే సాబ్,ఆశ వర్కర్లు విజయ,శోభ,సుమలత,పద్మ,,పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-07-2024

డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఏర్పాటు

నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి

తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి

ఈ రోజు ఉదయం నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మరియు యస్ ఐ తిరుమలగిరి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.డ్రగ్స్ నివారణ కు తీసుకోవాల్సిన చర్యలు, పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.పిల్లల ప్రవర్తన పై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలని, అనుమానం వుంటే పోలీస్ వారికి తెలియపరచాలని చెప్పడం జరిగింది.ఇందులో ప్రిన్సిపాల్ సునీత గారు మరియు ఇతర టీచర్లు 300 మంది విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది .

రాష్ట్రఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ను కలసిన సామజిక ఆశయ సాధన సేవా సంస్థ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్స్ వాడ లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్న ని గురువారం మర్యాద పూర్వకంగా కలసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన సామాజిక ఆశయ సాధన సేవా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారాం. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయం లో బాలరాజ్ అన్న గత 15.సంవత్సరాలనుండి పార్టీ బలోపేతం కోసం పనిచేసినందుకు పార్టీ అధిష్టానం గుర్తించి న్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రధాన కార్యదర్శి బేగరి డాక్టర్ సాయిలు, సంస్థ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మన్నె చిన్న సాయిలు ,దళిత సంగం నాయకులు జోగోళ్ళ మోహన్, తదితరులు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్న పీడీ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫిజికల్ డైరెక్టర్ గా నియమితులైన చౌహాన్ శ్రీనివాస్ నియామక పత్రం అందుకున్నారు.ఇటీవల వెలువడిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ ఫిజికల్ డైరెక్టర్ ఫలితాల్లో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ ప్రాంతంలో గల ఫతేపూర్ గ్రామానికి చెందిన సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు చౌహాన్ శ్రీనివాస్ ఎంపికై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అనుకున్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నిజామాబాద్ బాయ్స్ 2 లో శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈయన ఎన్నో జాతీయస్థాయి ఖో ఖో క్రీడల్లో పాల్గొని తెలంగాణ జట్టుకు గోల్డ్ మెడలో అందించిన క్రీడాకారుడు చౌహాన్ శ్రీనివాసు అని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి ఎం. రాజేందర్, వ్యాయమ ఉపాధ్యాయులు జక్క రాజేశ్వర్, వ్యాయమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీనియర్ ఖో ఖో క్రీడాకారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

అమ్మ మాట - అంగన్వాడి బాట

పాల్గొన్న సీడీపీఓ కృష్ణవేణి ,

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రిక్షా కాలనీ 12అంగన్వాడీ కెద్రములలో ల అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు తలిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగిందని సీడీపీఓ కృష్ణవేణి , తెలిపారు ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను ,0-5ఏళ్ల పిల్లల అభివృదులను మరియు అంగన్వాడీ సర్వీసెస్ గురించి సీడీపీఓ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలోసూపెర్వైసర్ విజయలక్ష్మి, పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ కల్యాణి ఆట్స్ సురేఖ అండ్ మంజుల పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్,లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు,తేదీ . 12డిసెంబర్,2018, లేదా ఆ తరువాత మంజూయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని, మొదటి విడత 1, లక్ష వరకు, రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధి దారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు (62) బ్యాంకులు, సహకార శాఖ (6) బ్యాంకులు, (18) సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు , జి సుమలత, ఏఎస్ఓ, 7036081844,సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902, ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించాలని సూచించారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య ,బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.

మాటనిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ.

ఏకకాలం లో రుణమాఫీ పై హర్షంవ్యక్తం చేసినరైతులు.

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల రైతు వేదికలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యములో రుణమాఫీ కార్యక్రమానికి మాక్లూర్ రైతు వేదికలో చేపట్టింది ఇట్టి కార్యక్రమానికి మార్క్ ఫెడ్ అధ్యక్షులు మారగంగారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజీవ్ గాంధీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో హర్శించదగ్గవిషయం అని అన్నారు.రైతు అప్పులపాలు కావద్దని 2 లక్షల రుణమాఫీ ముంహుగా లక్షలోపు వారికి అలాగే 2 లక్షల వారికి విడతల వారిగా ప్రభుత్వం రైతు ఖాతాల్లో వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మారగంగరెడ్డి తోపాటు ఎంఆర్ ఓ షఫీ.మాండల వ్యవసాయఅధికారి పి.పద్మ ఏఈఒలు రాజహాస రంజిత్ కుమార్ విద్యుత్తు ఏఈ అశోక్ మాక్లూర్ సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,మండలకాంగ్రేస్ అధ్యక్షులు రవి ప్రకాష్ సొసైటీ మాజీ చైర్మెన్ దయాకర్ రావు డైరెక్టర్లు సొసైటీ సిబ్బంది, కాంగ్రేస్ నాయకులు,అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మోకిలా పోలీస్ వారి ఆధ్వర్యంలో పర్చిన్ గ్లోబల్ స్కూల్ అవేర్నెస్ ప్రోగ్రాం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరపల్లి

శంకరపల్లి కొండకల్లో గల పర్చిన్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్లో మోకిలా పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో అవైర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలు ట్రాఫిక్ వైలెన్స్ సైబర్ క్రైమ్ చిల్డ్రన్స్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత తమ విద్యపై దృష్టి ఉంచాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కాకూడదని ఏదైనా అనివార్య ఘటన జరిగితే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకిలా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కోటేశ్వరరావు,డబ్ల్యూ ఎస్ ఐ పద్మ, పిసిఎస్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు నరేంద్ర పాల్గొన్నారు.

పూజా ఖేడ్కర్ తల్లి మనోరమ అరెస్ట్

భూమి వివాదం వ్యవహారంలో కొందరిని పిస్టోల్‌తో బెదిరించిన కేసులో వివాదాస్పద ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ తల్లి మనోరమ ఖేడ్కర్‌ను గురువారం పుణె పోలీస్‌లు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాయిగఢ్ జిల్లా లోని మహాద్‌లో గురువారం ఉదయం ఆమెను అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు. పుణె కోర్టులో ఆమెను హాజరు పర్చగా జులై 20 వరకు కోర్టు మనోరమ ఖేడ్కర్‌కు రిమాండ్ విధించింది. అంతకు ముందు ఆమె కోసం పోలీస్‌లు గాలించారు. మహాద్ లోని హిర్‌కనివాడి వద్ద లాడ్జిలో ఆమె దాగున్నట్టు పోలీస్‌లు చెప్పారు. అరెస్ట్ చేసిన తరువాత ఆమెను పుణె జిల్లా పాడ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. పుణె లోని ముల్షి తహసీల్ పరిధి లోని ధద్వాలి గ్రామంలో భూ వివాదం విషయంలో ఆమె తన సెక్యూరిటీ గార్డులతో కలిసి తుపాకీతో బెదిరింపులకు దిగినట్టు వీడియో వైరల్ కావడంతో పోలీస్‌లు మనోరమను, ఆమె భర్త దిలీప్ ఖేడ్కర్‌ను పట్టుకోడానికి గాలింపు ప్రారంభించారు. అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నారన్న ఆరోపణల కింద వీరిపైన మరో ఐదుగురిపైన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 323 తదితర సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త మోతె కోదాడ మోతె

మండల కేంద్రం లోనీ కస్తూరిబా పాఠశాలల లో ఆరోగ్య మేళ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరము సీజనల్‌గా వచ్చే వ్యాధుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కీటక జనిత వ్యాధులు గురించి కలుషితమైన ఆహారం,నీళ్ల ద్వారా వచ్చే వ్యాధుల పైన తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.కాళ్లు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులు ఆరోగ్యం క్షీనిస్తే అర్హత గల డాక్టర్ కు చూపించుకోవాలని తెలీజేయడమైనది.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ శ్రీనివాస్,కమలమ్మ ప్రధాన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి,పద్మ,కుమారి ఆశ కార్యకర్తలు,ఉపాద్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె గురువారం మండల కేంద్రంలోని యం పి డి ఓ కార్యాలయంలో ఎంపీడీవో హరి సింగ్ ను మోతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీఒగా ఇంచార్జ్ ఎంపీడీవో గా ఉన్నత సేవలను అభినందిస్తూ శాలువాతో పుష్పగుచ్చం అందించి సన్మానించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామ కార్యదర్శులను గ్రామపంచాయతీ వర్కర్లను నడిపించే విధానం లో సమస్యలను అతి త్వరగా పరిష్కరించే దిశగా సేవలను అందించినందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హరి సింగ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్, సలహాదారులు పిఎస్ రాము ప్రధాన కార్యదర్శి ఏర్పుల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి గట్టి గుండ్ల. రాము, ఉపాధ్యక్షులు కోటి, కోశాధి కారి గురిజాల వెంకన్న ప్రచారకార్యదర్శి ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

మాట ప్రకారం రైతు రుణ మాఫీ

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన రైతుల తో ముఖ్య మంత్రి వీడియో కాన్ఫిరెన్స్ లోపాల్గొన్న ఆమె మాట్లాడుతు గత ప్రభుత్వం రైతులను మోసగించి పాలన సాగించిందని తెలిపారు కేవలం ఎనిమిది నెలలో రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందని మూడు విడతలుగా గా రుణమాఫీ చేస్తున్నట్లు చెప్పారు మొదటి విడతగా లక్ష రూపాయల లోపు జులై నెల చివరి వరకు ఒక లక్ష యాభై వేలు ఆగష్టు 15 నాటికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు రైతులు ఆత్మ గౌరవం తో బతకాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీఓ సూర్యానారాయణ అధికారులు, రైతులు, నాయకులు రైతులు టపాసులు కాల్చి , సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-07-2024

తుంగతుర్తి పట్టణంలో రైతు రుణమాఫీ సంబరాలు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్తా సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ బుధవారం తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి తెలంగాణ తల్లి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది.అందులో భాగంగా ఈరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది అన్నారు.ఇచ్చిన మాటప్రకారం 2 లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి,కి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, తిరుమల ప్రగడ కిషన్ రావు,గుడిపాటి సైదులు, పెండెం రామ్మూర్తి ఉప్పుల రాంబాబు, కటకం సూరయ్య,కటకం వెంకటేశ్వర్లు, కొండరాజు,మాచర్ల అనిల్,మల్లెపాక సుమన్,అక్కినపల్లి రాములు,అక్కినపల్లి నరేష్, మస్తాన్, షేక్ ముస్తఫా, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:
ఇటీవల మరణించిన మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం అందజేశారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన తోట జనార్దన్ ఇటీవల గేదె పొదవడంతో మృతి చెందాడు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్ గౌడ్, నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత ప్రవీణ్ కుమార్, మహ్మద్ అన్వర్, వంశీ, అశోక్‌పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమ్మెబాట

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ 5స్టేజీల కార్మికులు నవీపేట్ మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించి దర్నా చేపట్టారు. గుత్ప,అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దర్నా ,ర్యాలీ చేపట్టారు. గుత్ప, అలీసాగర్ పంప్ హౌజ్ లలో పనిచేసే కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, జీతాల కోసం గత నెల రోజులుగా నిరసనలు తెలుపుతున్నా అధికారులు స్పందించడంలేదని వారు తెలిపారు. కాంట్రాక్టర్ గాని అధికారులు గాని తమ పట్ల చిన్న చూపు చూస్తూ వేతనాల విషయంలో ఎలాంటి చర్యలు గాని హామీ గాని ఇవ్వడంలేదని కార్మికులు విచారం వ్యక్తం చేశారు. అధికారుల వైఖరికి నిరసనగా తాము గురువారం నుండి సమ్మె చేస్తున్నట్టు వారు తెలిపారు. సమ్మెలో భాగంగానే గురువారం నవీపేట్ మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. తమ గోడును చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేసారు. కాంట్రాక్టర్, ప్రభుత్వ అధికారుల మొండి వైఖరినిహెకొర్మికులు ఖండించారు. ఈప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఇంకా సమ్మెను తీవ్రతరం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ ఉపాధ్యక్షులు గణేష్, సీతారాం, సభ్యులు సందీప్, ప్రవీణ్, బుచ్చన్న, కార్తీక్, రవి, మహిపాల్, అజయ్, నరేష్, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

దేవుళ్లందరి ఆశీర్వాదాలతో మాజీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.మాజీ విద్యుత్ శాఖ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ చేయాలన్నదే జగదీష్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు.సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. 10 ఏళ్లపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజలందరి ఆశీస్సులతో మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తునికి సాయిలు, మల్లెపాక వెంకన్న, చింతకుంట్ల మనోజ్, తడకమళ్ల రవికుమార్, లాకవత్ యాకు నాయక్, గోపగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్న

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్న అక్రమార్కులపై నూతనంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన హేమంత కేశవ్ పాటిల్ తనదైన శైలిలో ఉక్కు పాదం మోపుతున్నారు. జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ త్రీ పరిధిలోని బి ఎన్ రెడ్డి నగర్ సిరిపురం కాలనీలో సెట్ బ్యాక్ లు తప్పనిసరి కానందున కాలమ్ ల కూల్చివేతలతో పాటు,సెల్లార్ స్లాబ్ కోసం వేసిన సెంట్రింగ్ వస్తువులను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలతో తొలగించిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ పరిధిలో అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించే ప్రసక్తే లేదని,అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు.అక్రమ నిర్మాణాల కూల్చివేతల కార్యక్రమంలో సర్కిల్ 2, సర్కిల్ 3 టౌన్ ప్లానింగ్ ఏసీపీలు,ఎస్ టి ఎఫ్ బృందం, డి ఈ, ఏఈలు పాల్గొన్నారు.

అమెరికాలో ట్రంప్ ట్రెండ్

వాషింగ్టన్: అమెరికాలో ఇప్పుడు అత్యధిక ప్రజల చెవులకు తెల్లటి బ్యాండేజ్‌లు కన్పిస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీ నేత, అధ్యక్ష బరిలోకి దిగిన ట్రంప్‌పై కాల్పులు, ఆయన చెవికి గాయం కావడంతో అప్పటి నుంచి ఆయన చేవికి బ్యాండేజ్ వేసుకుని తిరుగుతున్నాడు. దీనితో ఆయన మద్దతుదార్లు తొలుత ట్రంప్ సభలకు పెద్ద ఎత్తున చెవులకు ఇటువంటి వైట్ బ్యాండేజ్‌లతో కన్పించారు. కాగా ఇప్పుడు దేశంలోని పలు నగరాలలో కూడా వీధులలో సూపర్‌మార్కెట్లలో జనం ఎక్కువగా ఈ బ్యాండేజ్‌లతో కన్పించడం, తమ లీడర్‌కు ఇది సంఘీభావం అని ప్రకటించడంతో దేశంలో ఇప్పుడు ఇదో బ్యాండేజ్ వేవ్ అయింది.

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో

గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో ఈ నెల 21న కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ జి వి శ్యాం కుమార్ తెలిపారు. ఈ వేడుకలకు సంస్థాన్ ట్రస్ట్ తరఫున సాయి బాబా ఆలయానికి విచ్చేసి భక్తుల కోసం సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం సాయిబాబా ఆలయ సమావేశం హాల్లో ట్రస్ట్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా గురు పౌర్ణమి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 22 వరకు వేడుకలు కనుల పండుగ జరుగుతాయని చైర్మన్ తెలిపారు.సాధారణ భక్తులు, వృద్ధులకు,వికలాంగులకు వేర్వేరుగా దర్శన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆలయ ప్రాంగణం తీరొక్క పువ్వుతో సుందరంగా అలంకరణ చేస్తామని తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని,ఆదివారం రోజు సెలవు దినం కావడంతో భక్తులు లక్ష మంది వరకు సాయినాథ్ ను దర్శించుకునే అవకాశం ఉందని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

రైతు రుణమాఫీ గొప్ప నిర్ణయం..

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు 2 రెండు లక్షలు రుణమాఫీ చేస్తుందనీ ఇందులో భాగంగా మొదలు 1ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని,మిగతావి ఆగస్టు 15 లోపు చేస్తుందని,దీనివల్ల కొన్ని లక్షల రైతు కుటుంబలకు మేలు జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పక్షపాతిగా ఉంటదని ఇలాగే త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతుల నడ్డి విరిచే కార్యక్రమాలు బిఆర్ఎస్ పార్టీ చేసిందని కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతులు,పేదల పక్షంగా ఉంటదన్నారు.రైతు రుణమాఫీ చేస్తునందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము

రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం సాయంత్రం రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా అన్ని జిల్లాల రైతు వేదికల్లో ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, రైతులతో వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడి, రైతు రుణ మాఫీ పథకాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో మొదటి విడత కింద రూ. లక్ష లోపు రుణ మాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా (577) రైతు వేదికల్లో ఈ రైతు రుణ మాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకున్నామని అన్నారు. ప్రభుత్వం మాట ఇస్తే శిలాశాసనం అని వ్యాఖ్యానించారు. నా జీవితంలో ఈ రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే మరపురాని రోజు అని తెలిపారు

మత్తుపదార్థాలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యములో, మాక్లూర్ కేంద్రములోగల ప్రభుత్వ జూనియర్ కాలశాల లో, మత్తు పదార్థలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా ఎఎస్ ఐ నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత ఎటువంటి మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా గురువులు చెప్పిన విధంగావిని, మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరి, కన్న తల్లితండ్రులకు, ఉన్న ఊరికి, మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. కార్యక్రమములో ఎ ఎస్ ఐ నర్సయ్య తోపాటు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థని, విద్యార్థులు పాల్గొన్నారు.

కవితకు వైద్య పరీక్షలకు

ట్రయల్ కోర్టు గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉంటున్న బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. దీంతో జైలు అధికారులు హుటాహుటినా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇక తాజాగా ఆమెకు వైద్య పరీక్షలు చేయాలని జైలు అధికారులకు ట్రయల్ కోర్టు ఆదేశించింది. ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించాలని న్యాయస్థానం సూచించింది. పరీక్షలు అనంతరం నివేదికను అందించాలని ధర్మాసనం పేర్కొంది. ఇక లిక్కర్ కేసులో భాగంగా సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ఈనెల 22 వరకు ట్రయల్ కోర్టు పొడిగించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను జైలు అధికారులు కోర్టుకు హాజరు పరిచారు. తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. ప్రైవేటు ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత లాయర్లు వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా కవిత తన మనవిని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవలే అస్వస్థత కారణంగా దీన్ దయాళ్ ఆస్పత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించారు. కవిత పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. ఎయిమ్స్‌లో కవితకు వైద్య పరీక్షలు చేయించాలని అధికారులకు ఆదేశించింది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-07-2024

రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శం

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్ రెడ్డి

ఆనందంలో అన్నదాతలు

కృతజ్ఞలతో సోనియా, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన రైతులు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణ మాఫీ పొందుతున్న రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, తెలంగాణ టెస్కాబ్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. అందులో భాగంగా జులై 18 గురువారం రాష్ట్ర వ్యాప్తంగా లక్ష రూపాయల రైతురుణమాఫీని అమలు చేశారు. ఆగష్టు 15 వరకు రైతన్నలను రూ.2లక్షల రుణ విముక్తులను చేస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు. రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. నేడు అమలు చేశారని అన్నారు. దేశంలోనే ఈ రుణమాఫీ ప్రత్యేకతను చాటి, ఆదర్శంగా నిలచిందని, వ్యవసాయ విధానం లో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాల న్నారు. నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లో సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రజలందరూ ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను నమ్మద్దు. రైతు రుణమాఫీకి రేషన్ కార్డ్ అనేది తప్పనిసరి కాదు. అలాగే రుణమాఫీ కానీ వారు ఎవరైనా ఉంటే నా దగ్గరికి వస్తే వారికి రుణమాఫీ చేయించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఆనందంతో రైతులు బాణాసంచా కాల్చి, కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైసా సురేష్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సాయికుమార్, చింతా ప్రకాష్, మహిళా నాయకురాలు తీగల సునిత గౌడ్, వర్ధన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి, యూత్ నాయకులు బర్ల సతీష్, రాకేష్ రెడ్డి, వర్ధన్నపేట మండల రైతు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిరన్న దేవాలయ ఉండి లెక్కింపు

కరీమాబాద్ ఉండి ఆదాయం రూ.61,753 రూపాయలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

గ్రేటర్ వరంగల్ నగరంలోని కరీమాబాదులో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ బీరన్నస్వామి బోనాల ఉత్సవములో స్వామి వారి హుండీలో భక్తులు వేసిన కట్నకానుకలను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించగా.... స్వామి వారికి గత సంవత్సరాని కంటే ఈ సంవత్సరము ఎక్కువ కానుకలు వచ్చాయని కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి వారికి రూ.61,753 రూపాయలు, వెండి, బంగారం, కరెన్సీ వచ్చాయని తెలిపారు. ఆలయం ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు దాత కోరే చంద్రమౌళి, నాగమయ్య గుడికి స్లాబు దాత బండారి రాజేశ్వర్, ఎల్లమ్మ గుడిలో గ్రానైట్స్ దాతలుగా దయ్యాల కిరణ్ బ్రదర్స్ నిలిచారు. కుల సంఘం అధ్యక్షులు కోరే సదానందం ఆధ్వర్యంలో వీరికి ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు దయ్యాల పురుషోత్తం, మండల రాజు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)..

లబ్ధి పొందిన వారి నుంచి రికవరీ, తెలంగాణ తల్లి విగ్రహం, ప్రభుత్వం చిహ్నం తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ గైర్హజరయ్యారు. కానీ, సమావేశాలకు తాను హాజరవుతానని ఇటీవలే కెసిఆర్ ప్రకటించడంతో రానున్న సమావేశాలపై ఆసక్తి నెలకొంది. అసెంబ్లీలో ప్రతిపక్ష బిఆర్ఎస్ ఫిరాయింపుల చట్టంపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. కాగా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు 64, సిపిఐ ఒక సీటుతో కలిపి 65 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవగా ప్రస్తుతం బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరడంతో బలం 76కు చేరింది.

వారం క్రితం సమావేశాల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

ఈనెల 11వ తేదీన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖాధికారులతో అసెంబ్లీ సమావేశాల గురించి సమీక్ష నిర్వహించారు. అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు.

కొస్లీ లిఫ్ట్ లో పదుల సంఖ్యలో పాములు, తేళ్లు..

భయాందోళనలో కార్మికులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్ మండలంలోని కొస్లీ లిఫ్ట్ ఇరిగేషన్లో పదుల సంఖ్యలో విషసర్పాలు, తేళ్లు బయట పడటంతో అందులో పనిచేసే కార్మికులు భయాందోళనలకు గురవుతున్నారు.గురువారం విధు ల్లోకి వచ్చిన కార్మికులకు లిఫ్ట్ లో ఓమూలన సుమారు 30కి పైగా విషసర్పాలు, తేళ్లు బయట పడ్డాయి. దీంతో అప్రమత్తమైన కార్మికులు విషసర్పాలను, తేళ్లను కర్రలతో కొట్టి చంపివేశారు. వర్షాకాలం వచ్చిందంటే విషపూరిత సర్పాలు, తేళ్లు దర్శనమిస్తున్నాయని ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు.ఇలా ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని తమ విధులు నిర్వహిస్తున్నా కాంట్రాక్టర్లు, ప్రభుత్వ అధికారులు మాత్రం తమకు అన్యాయం చేస్తున్నారని సమయానికి వేతనాలు ఇవ్వకుండా తమను ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. వేతనాలు సకాలంలో చెల్లించి ఉద్యోగ భద్రతతో పాటు ప్రాణభద్రత కల్పించాలని వారు కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం రైతులు హర్షించ దగ్గ విషయమని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తైం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సూదగాని నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్ పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు వెన్నంటి ఉండాలని అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడాడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం రుణమాఫీ చేసి నిరూపించి నందుకు చిన్నగూడూరు మండలం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,జేఏసీ గాడిపెల్లి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదం, కిసాన్ అధ్యక్షులు కొత్త శేఖర్, గ్రామ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు గుండ్ల నిరంజన్, దాసరి శ్రీను, జంపాల శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు శోభారాణి, పిల్లి వీరన్న మండల శ్రీను, మాజీ సర్పంచ్ వెంకన్న, బ్రహ్మం, జానీ, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఉద్దేశపూర్వకంగానే కించపరుస్తున్నారు

శాంతన్, బాలయ్య, ఒమాజితో మానసిక ఒత్తిడి, ప్రాణభయం ఉంది

ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత వారిదే

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, ప్రకటనలో విడుదల డిఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ఓ విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మరో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి తనను మానసికంగా, ఉద్దేశపూర్వకంగా మనోవేదనకు గురి చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు శాంతన్, ఆయన తోపాటు సిరికొండ మండలంలోని రావుట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న బాలయ్య, నందిపేట మండలంలోని వెల్మల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఒమాజీ గత కొంతకాలంగా తరచూ పత్రిక ప్రకటన ద్వారా తనను వ్యక్తిగతంగా, అసహ్యంగా, నీచమైన హేయమైన పదజాలంతో దూషిస్తూ కించపరుస్తున్నారని అన్నారు. పత్రికల్లో ప్రచురితమైన వార్తల పట్ల పలుమార్లు ఖండించినప్పటికీ ఒక జిల్లా అధికారి అని ఆలోచించకుండా మానసిక క్షోభకు గురిచేస్తున్నారని

ఆరోపించారు. ఈ విషయంపై ఈనెల 1న నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో తనపై వ్యక్తిగతంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఇటీవల తాజాగా ఈనెల 16న వ్యక్తిగతంగా విమర్శిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేశారని దీంతో తన కుటుంబ సభ్యులు తీవ్ర ఒత్తిడికి లోనై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విధంగా పత్రికల ద్వారా తనను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులతో మానసిక వేదనతో పాటు కుటుంబానికి మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా వారితో తనకు ప్రాణాపాయం ఉందని, ముందు రోజుల్లో తనకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత వారిదేనని తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఇటీవల మరణించిన మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం అందజేశారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన తోట జనార్దన్ ఇటీవల గేదె పొదవడంతో మృతి చెందాడు. గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్ గౌడ్, నాయకులు సిలువేరు శ్రీధర్, ఐత ప్రవీణ్ కుమార్, మహ్మద్ అన్వర్, వంశీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ల వారిగా ఫలితాలివ్వండి

(మొదటి పేజీ తరువాయి)..

విషయంలో అక్రమాలు జరిగాయని మొత్తం పరీక్ష రద్దు వద్దని కేంద్ర ప్రభుత్వం, కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు వేర్వేరుగా పిటిషన్ దాఖలు చేసినందున , అత్యున్నత న్యాయస్థానం దీనిని తా ము క్షుణ్ణంగా పరిశీలించి తీర్పు వెలువరించాల్సి ఉందని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది. జ రిగిన పరీక్ష మొత్తం వ్యవహారం పరిశీలిస్తేనే తాము సంబంధిత విషయంపై తుది నిర్ణయం వెలువరించగలమని ధర్మాసనం పేర్కొంది.

రీ టెస్టుకు ముందు పూర్తి స్థాయి ఆరా

పునః పరీక్షల గురించి నిర్ణయం తీసుకోవాలనుకుంటే ముందుగా పరీక్షల నిర్వహణ సక్రమంగా జరిగిందా? అనివార్యంగా పాటించాల్సిన నిర్వహణ పవిత్రత దెబ్బతిందా ? అనే అంశాలు ఖరారు కా వల్సి ఉందని,ఇ ందుకు నగరాలు, ఆయా కేంద్రాల వారిగా రిజల్ట్ జాబితా అవసరం అని పేర్కొన్నారు. విస్తృత స్థాయిలో పరీక్షల్లో అక్రమాలు జరిగాయని వెల్లడైతేనే పున ః పరీక్షలకు వీలుంటుందని తెలిపిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 22కు (సోమవారానికి) వాయిదా వేసింది.

మాటిచ్చాం.. మాఫీ చేశాం

(మొదటి పేజీ తరువాయి)..

ఇవ్వలేదనీ, మా ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు ప్రతి నెలా రూ. 7 వేల కోట్ల వడ్డీని కడుతున్నామని సీఎం తెలిపారు. అయినా రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు ఏడు నెలల్లో రూ. 29 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీని ప్రకటించిన వరంగల్‌లోనే త్వరలో రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రుణమాఫీపై సవాల్ విసిరిన నాయకులను రాజీనామా చేయమని అడగబోమని విపక్షాలకు చురకలు అంటించారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మాకు అప్పజెప్పినప్పటికీ రూపాయి, రూపాయి పోగేసి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేసి చూపిస్తున్నామని తెలిపారు. గురువారం రూ. లక్షలోపు రుణాల వారిని విముక్తుల్ని చేశామన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏ కార్పొరేట్ సంస్థ కూడా ఒకే రోజు బ్యాంకులకు రూ. 31 వేల కోట్ల రుణాలు చెల్లించిన చరిత్ర ఇప్పటి వరకు లేదని వ్యాఖ్యానించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు పోతున్నదని భట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సవాల్‌కు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేసేందుకైనా వెనుకాడను' అని స్పష్టం చేశారు. 'మరోసారి చెబుతున్నా.. ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13 హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు..'నేను రాజీనామాకు సిద్ధం, అమలు చేయని పక్షంలో నువ్వు సిద్ధమా?' అంటూ రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-07-2024

భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నిర్మాణం

అందరి ఆమోదయోగ్యంగానే డ్రైనేజీ నిర్మాణం

పాఠశాలలో నీళ్లు నిలువ ఉండకుండా చర్యలు చేపడతాం

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఎవరికి ఇబ్బంది కలగకుండానే సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గ్రామస్తులకు వివరించారు. గురువారం చంద్రుగొండ మండలంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ను గ్రామస్తులు కలిసి జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని కోరారు.. గత కొద్దిరోజులుగా డ్రైనేజీ వ్యవహారం కొలతల విషయంలో స్పష్టత రాకపోవడంతో కొంతమంది ఇష్టానుసారంగా ఇన్ని అడుగులు అన్ని అడుగులు అని చెప్పుకోవడంతో గ్రామస్తుల్లో ఆందోళనను కలిగించింది. ఇదే విషయంపై ఇటీవల కొంతమంది గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి డ్రైనేజీ వెంటనే నిర్మించాలని రాస్తారోకో నిర్వహించారు. గురువారం కలెక్టర్ వచ్చారనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు నేరుగా ఆయనను కలిసి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. కొంతమంది 30 అడుగుల్లో డ్రైనేజీ నిర్మించాలని కోరారు. మరి కొంతమంది 30 అడుగుల్లో తమ ఇండ్లు కోల్పోతున్నామని. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇండ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మించాలని కోరారు. ఇదే విషయంపై జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గ్రామస్తులకు, భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ నిర్మించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే పంచాయతీ అధికారులకు రోడ్డు సెంటర్ నుంచి 30 అడుగుల వరకు మార్కింగ్ పెట్టాలని సూచించారు. ఆర్అండ్ బి శాఖ అధికారులతో నేను మాట్లాడతానని తెలిపారు. 30 అడుగుల్లో ఇల్లు కోల్పోతున్న వారి జాబితా తయారుచేసి తనకు పంపాలని సూచించారు. ముందుగా ఇల్లు కోల్పోతున్న వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. డ్రైనేజీ విషయంలో ఎవరికి ఇబ్బంది తలెత్తకుండా నిర్మాణం చేపడతామని. దీని విషయంలో గ్రామస్తులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా పరిషత్, మండల ప్రాథమిక, పాఠశాలలో వర్షపు నీళ్లు ఆగకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడతా మన్నారు. పాఠశాలలోని వర్షం నీళ్లు డైరెక్ట్ గా మెయిన్ డ్రైనేజీ కలిసే విధంగా పాఠశాల వెనుక ఉన్న గ్రామస్తులను ఒప్పించి అంచనా వ్యయం తయారుచేసి తనకు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, ఎంపీటీసీ ధారా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కేశబోయిన నరసింహారావు, ఫజల్ బక్షి, పుల్లయ్య, శ్రీనివాస్, మహనోహర్, వెంకటేశ్వర్లు, రాములు, చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ఆరు గ్యారెంటీల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్న కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. తొలుత చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయంలో వర్షాకాల నేపథ్యంలో ఇంకుడు గుంటలు, డ్రైనేజ్ సమస్యల గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలోని ఇళ్లలోకి వెళ్లి ఆరు గ్యారంటీ ల పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. జిరో కరెంటు బిల్, ఉచిత గ్యాస్ సబ్సిడీ గురించి ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా లబ్ధిపొందిన డబ్బులను జాగ్రత్తగా ఇతర అవసరాల కోసం వాడుకోవాలని సూచించారు. పథకాల అమలుతో సంతోషంగా ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా అధికారులు పనిచేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఎప్పటికప్పుడు వైద్యులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో గ్రామాల్లో పారిశుద్ధ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, వైద్యాధికారిణి కనకం తనూజా, విద్యుత్ ఏఈ ఎంఎల్ నరసింహారావు, ఏఓ జి వినయ్, ఎంఈఓ సత్యనారాయణ, జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ ధర బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో రుణమాఫీ సంబరాలు..

రేవంత్, రెడ్డి బట్టి చిత్ర పటాలకు పాలాభిషేకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రెండు లక్షల రైతు రుణమాఫీ తో తెలంగాణ రాష్ట్ర దేశానికే మోడల్ గా నిలిచిపోనున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకాల కార్యక్రమాలను నిర్వహించారు. టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ కార్యక్రమం చారిత్మకమైన నిర్ణయమని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన అనతి కాలంలోనే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతుల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ అమలు చేయడం గొప్ప నిర్ణయం అని అంతేగాక ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రైతులలో పండుగ వాతావరణం నెలకొనిఉందని తెలిపారు. గ్రామ గ్రామాన రైతన్న లో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తపరిచారు. అర్హులైన రైతాంగాన్ని ఆదుకోవడానికి లక్ష రూపాయల రుణమాఫీ కార్యక్రమమని తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే రైతులను దర్శించి మాట్లాడుతూ అర్హులైన వారందరూ వ్యవసాయ శాఖ అధికారులకు కలిసి వారి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 36వేల 483 మంది రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల వరకు కలిగి ఉన్న రైతుల 119 కోట్ల 87 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. భువనగిరి లో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోచంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు.

రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు

రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ ప్రకటించడం పట్ల రైతులు రైతు వేదికలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన రుణమాఫీ సంబరాల్లో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులందరూ స్వయంగా వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేశారు. అంతకంటే ముందు అన్ని జిల్లాల రైతులతో స్వయంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రుణమాఫీ అయిన రైతులు ముఖ్యమంత్రితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. అంతకంటే ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు, కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో జి వినయ్, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నర్సింహారావు, ఎంపీపీ బానోత్ పార్వతి, గానుపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, ఎంపీటీసీలు లంక విజయలక్ష్మి, బొర్రా లలిత, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, కొదుమూరి దయాకర్ రావు, మాజీ ఎంపీపీ బాబు, సురేష్, ఫజల్ బక్స్, ఇమ్రాన్, వసీం, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ఏఈఓ, లు రైతులు, పాల్గొన్నారు.

నేటి నుంచి మహిళల ఆసియాకప్

దంబుల్లా: మహిళల ఆసియా కప్ టి20 టోర్నమెంట్‌కు సర్వం సిద్ధమైంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీలో భారత్‌తో సహా 8 జట్లు పోటీ పడుతున్నాయి. జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ఎలో భారత్‌తో పాటు పాకిస్థాన్, యుఎఇ, నేపాల్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో ఆతిథ్య శ్రీలంకతో పాటు మలేసియా, థాయిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. శుక్రవారం ప్రారంభమయ్యే ఆసియాకప్ 28న జరిగే ఫైనల్‌తో ముగుస్తోంది. టోర్నీకి సంబంధించిన మ్యాచ్‌లన్నీ దంబుల్లాలోని రణ్‌గిరి అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతాయి. యుఎఇ, నేపాల్ జట్ల మధ్య శుక్రవారం మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌తో టోర్నీకి తెరలేస్తోంది. ఇక శుక్రవారం రాత్రి జరిగే రెండో మ్యాచ్‌లో భారత్‌పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. రాత్రి ఏడు గంటల నుంచి ఈ మ్యాచ్ జరుగనుంది. ఆసియాకప్ టోర్నమెంట్‌కే ఈ మ్యాచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. మరోవైపు ఈ టోర్నీలో అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఎలాంటి రుసుం లేకుండానే మ్యాచ్‌లను ఉచితంగా చూసేందుకు నిర్వాహకులు అవకాశం కల్పించారు. కాగా, లీగ్ దశలో ప్రతి జట్టు తన గ్రూప్‌లోని జట్టుతో ఓ మ్యాచ్ ఆడుతుంది. ఇక ప్రతి గ్రూప్ నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచే జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. జులై 26న సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఫైనల్ పోరు జులై 28న జరుగుతుంది.